RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 07 మార్చ్ 2026 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:234

# నా శక్తి ఉన్నంత వరకు మీకు సాయం చేస్తాను..

## సీఎం రేవంత్ రెడ్డి

**శిల్పకళా వేదికలో మాదిగ ఎంప్లాయిస్ కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యం లో సీఎం రేవంత్ రెడ్డి కి అభినందన సభ..**

**హాజరైన మంత్రులు దామోదర రాజనర్సింహ,అడ్లూరి లక్ష్మణ్,ఎంఎల్ ఏ లు కాలే యాదయ్య,వేముల వీరేశం,లక్ష్మీకాంత రావు**






శిల్పా కళా వేదికలో సీఎం రేవంత్ రెడ్డి గారి స్పీచ్ పాయింట్స్..

ఈ ప్రభుత్వం మీది..

మీరంతా కోరుకుంటే , ప్రజా పాలన రావాలి, ప్రజల జీవితాల్లో మార్పు రావాలన్న బలమైన ఆకాంక్షతో 2023 ఎన్నికల్లో కష్టపడి ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు..

2023 లో మా దగ్గర అధికార యంత్రాంగం, అక్రమ సంపాదన లేదు..

అక్రమ కేసులు, అక్రమ సంపాదనతో ఆధిపత్యాన్ని చెలాయిస్తున్న వారు ఒక వైపు, చచ్చినా సరే ఎన్నికల్లో గెలవాలని చిత్తశుద్ది తో మేం చేసిన ప్రయత్నం మరో వైపు..

మాటలు, మూటలతో అయితే మేం ఎన్నికల్లో గెలిచేవాళ్లం కాదు..

చాలా కాలం నుంచి ఎస్సీ వర్గీకరణ అంశం నలుగుతోంది..

పోరాటంలో కొంత మంది ప్రాణాలు కూడా పోయాయి..

ఎలా అయితే సాధించుకోవాలన్న తపనతో కొందరు ప్రాణ త్యాగాలు చేశారు..

ఎన్నో చిక్కుముడులు, కమిషన్లు,తర్జనభర్జనలు జరిగాయి..

20 ఏళ్ల నుంచి ఈ సమస్యను ప్రత్యక్షంగా నేను చూస్తూ వస్తున్నాను..

మీరు కోట్లాడిన ప్రతి సందర్భంలో నా చేతనైనా సాయం చేస్తూ వచ్చాను..

క్రిష్ణ మాదిగ, సతీష్ మాదిగ నా దగ్గరకు వచ్చినప్పుడు చేతనైన సాయం చేసి అండగా నిలిచాను..

అసెంబ్లీలో వాయిదా తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు ఆ నాటి పాలకులు సండ్ర వెంకటవీరయ్య, సంపత్ కుమార్ తో పాటు నన్ను బయటకు గెంటివేశారు..

నాకు మహాభారతంలో కర్ణుడు, బార్బరీకుడు అనే పాత్రలు ఇష్టం..

కర్ణుడికి అవమానం జరిగినప్పుడు పోరాటం చేశారు.. మిత్రధర్మాన్ని నేరవేర్చాడు..

నేను కూడా మిత్రధర్మాన్ని నిర్వర్తించాను..

మాదిగలకు నేను అండగా నిలబడ్డాను

ఘటోత్కచుని కుమారుడు బర్బరీకుడు.. బలహీనుల పట్ల నిలబడి కొట్లాడటం అనే గొప్ప లక్షణం ఉన్నవాడు..

వర్గీకరణ లో న్యాయం ఉంది.. మీరు బలహీనులు కాబట్టే నేను మీకు అండగా నిలబడ్డాను..

రాజకీయపరమైన ఒత్తిడి వచ్చినా మాదిగల పక్కన నిలబడ్డాను..

నా ప్రయత్నంలో మంత్రి వర్గ సహచరులు, అధికారులు సమయస్ఫూర్తిని చూపించి అండగా నిలబడ్డారు..

సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత వర్గీకరణను అమలు చేసిన మొదటి రాష్ట్రం మనదే..

వర్గీకరణ అన్ని సమస్యలకు పరిష్కారం చూపించకపోచ్చు..

ప్రమోషన్లు, ఉన్నత విద్య, భూములు , లిడ్ క్యాప్ భూములను కాపాడుకోవడం వంటి సమస్యలను పరిష్కరించడం పెద్ద విషయం కాదు..

ముందుండి సమస్యలను పరిష్కరిస్తున్నప్పుడు వెనుక నుంచి జరిగే దాడులను మీరు ఆపాలి..

వెనక నుంచి జరిగే దాడుల విషయంలో మీ జాతి నాకు అండగా ఉండాలి..

నిరంతరం అప్రమత్తంగా ఉండి సమస్యలను అర్థం చేసుకుని ముందుకు వెళ్లాలి..

ప్రభుత్వానికి కళ్లు, చెవులు, బ్రాండ్ అంబాసిడర్లు నా ప్రభుత్వ ఉద్యోగులే..

99 రోజుల ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని తీసుకున్నాం..

ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాం..

ప్రతిపేద వాడికి రేషన్ కార్డు అందాలంటే మీరు కష్టపడి పనిచేయాలి..

సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్ వంటి కోసం పేదలు ఎదురు చూస్తున్నారు..

అత్యంత వెనుకబాటు తనంలో మాదిగ జాతి ఉంది.. ప్రభుత్వ. ఉద్యోగులు వాళ్లకు అండగా ఉండాలి..

సంక్షేమం, అభివృద్ధి ని అందించాలన్నదే మా సంకల్పం..

ప్రతి నెల 1000 మంది ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్ అవుతున్నారు.. నెలకు 1000 కోట్లు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాల్సి వస్తోంది.. అయినా సమన్వయం చేసుకుని ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాం..

ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థను మెరుగుపర్చే బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులది..

అక్రమాలను అరికట్టి ఖజానా కు నిధులు తీసుకువస్తే పది మందికి సహాయం అందుతుంది..

గతంలో జాగీరుదారులు, జమీందార్ల దగ్గర వేలాది ఎకరాల భూములు ఉండేవి..

అసైన్డ్ భూముల విషయంలో ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటుంది..

పంచడానికి ప్రభుత్వం దగ్గర భూములు లేవు..

ప్రభుత్వానికి ఆర్థిక వెసులుబాటు పరిమితం గా ఉంది..

దారిద్ర్య రేఖ లో ఉన్న జాతి ముందుకు నడవాలంటే విద్య అవసరం..

నా దగ్గర ఉన్న విద్యా శాఖలను ప్రక్షాళన చేస్తున్నాను.. నాణ్యమైన విద్య కోసం ప్రణాళికలు రచిస్తున్నాం..

ప్రభుత్వ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు కాస్మోటిక్ , డైట్ ఛార్జీలు పెంచాం..

విద్య ఒక్కటే మీ జీవితంలో మార్పు తీసుకువస్తుంది..

అవకాశం వస్తే పది మందికి సాయం చేస్తారనే మంచి పేరు మీరు, నేను తెచ్చుకోవాలి..

మీ జాతి కోసం ఏం చేయాలో అన్ని చేస్తాం..మీ హక్కులను చట్టబద్దం చేసి కాపాడుతాం..

చట్టబద్దమైన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత మీది..

గత ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు, చేపలు ఇచ్చింది..చెప్పులు కుట్టుకొమ్మని చెప్పింది..

బర్రెలు,గొర్రెలు , చేపలు కాదు.. చెప్పుకుట్టుకున్న జాతి ఈ రాజ్యాన్ని నడపాలి.. కలెక్టర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు కావాలి..

తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలి..

నా శక్తి ఉన్నంత వరకు మీకు సాయం చేస్తాను..

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మీరాకుమార్ ఎలా పనిచేశారో అలాంటి స్పూర్తితో పనిచేస్తా..

ఎస్సీ వర్గీకరణ చేసినప్పుడు రేవంత్ మాదిగ, బీసీలు రేవంత్ యాదవ్, వాకిటి శ్రీహరి కి మంత్రి పదవి ఇస్తే రేవంత్ ముదిరాజ్ అని, సిక్కులు సర్దార్ రేవంత్ అని అసదుద్దీన్ కు సాయం చేశానని రేవంతుద్దీన్ అని నన్ను అన్నారు..

ఎలా పిలిచినా ఇబ్బంది లేదు.. నేను అందరి వాడిని..

సీఎంగా వచ్చిన అవకాశాన్ని పది మంది కి సహాయం చేయడానికే అని భావిస్తున్న..

వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుని మీ జాతికి చేయూత ఇచ్చినప్పుడే నాకు నిజమైన సంతోషం కల్గుతుంది..



తెలంగాణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ ను నియమిస్తూ ఆదేశాలు ఇచ్చిన ఏఐసీసీ

# 99 రోజుల యజ్ఞాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క





**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి** కామారెడ్డి జిల్లా శు క్రవారం

జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ఆద్వర్యం లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశం శుక్రవారం ఉమ్మడి జిల్లా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అధికారులతో నిజామాబాద్ కలెక్టరేట్ లో సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంత్రి సీతక్క కు ×ణూజ చేరుకున్న సందర్భంగా పూల మొక్క అందించి స్వాగతం పలికారు.

జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' లో 99 రోజుల పాటు జిల్లా యంత్రాంగం ఒక యజ్ఞం లా చేపట్టి ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు యుద్ధప్రాతిపదికన ఆయా శాఖల సంక్షేమ ఫలాలు అర్హులైన వారికి అందించాలని అన్నారు.

ఈ 99–రోజుల కార్యాచరణ ప్రణాళిక 10 ప్రధాన అంశాలతో (థీమ్స్)

1. పరిసరాల పరిశుభ్రత మరియు ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ళ పరిష్కరణ
2. ఆరోగ్యం
3. సురక్షితంగా చేరుకోండి (ూతీతీఱజవ – ూశ్రీఱజవ)
4. సంక్షేమం
5. పిల్లల భద్రత మరియు రక్షణ మరియు డ్రగ్స్క నో
6. రైతులు (వ్యవసాయం)
7. విద్య
8. యువత మరియు క్రీడలు
9.మహిళలు
10 పర్యావరణం

పది థీమ్ ల పై దృష్టి సారించాలని

99 రోజుల యాక్షన్ ప్లాన్

తయారుచేసి ప్రతి రోజు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు.. అభివృద్ధి పనులు, ప్రజోపయోగ కార్యక్రమాలను జిల్లా ప్రజలకు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో జిల్లాలో ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంను ముఖ్యమంత్రి ఆదేశాలమేరకు జిల్లాలో విజయవంతం చేయాలని తెలిపారు.

మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ఈ ప్రణాళికను అమలు చేయాలని అన్ని శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులు గ్రామ స్థాయి నుంచి మండలస్థాయి, జిల్లా స్థాయి. రాష్ట్ర స్థాయి వరకు షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలను నిర్వహించి జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని , వచ్చే 99 రోజులు అత్యంత కీలకం అని అన్నారు.

ఈ కార్య క్రమాన్ని పక్కాగా అమలు చేసి ఈ 99 రోజుల్లో ఫైళ్ల క్లియరెన్స్ తో పాటు అన్ని విభాగాలు,

సాంకేతిక సంస్కరణలు తేవాలి

పరిపాలనలో అధునాతన సాంకేతిక నైపుణ్యాలు రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పౌరులకు అవసరమైన సేవలన్నింటినీ మరింత సులభతరం చేయాలని స్పష్టం చేశారు. ఇంటి నుంచే ఆన్ లైన్ ద్వారానే అన్ని సేవలు పొందేలా సాంకేతిక సంస్కరణలు తీసుకురావాలని ఆదేశించారు.

రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అన్ని ఆఫీసుల్లో పారిశుద్ధ్యం, డ్రైవ్ నిర్వహించాలి. 99 రోజుల కార్య క్రమ పురోగతిని వ్యక్తిగతంగా పరిశీ లిస్తా. క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తా..

అధికారుల పనితీరు

లోపాలను సహించనని హెచ్చరించా రు. ఐఏఎస్ అధికారులే ప్రభుత్వానికి వెన్నెముక అని, ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం... అమల్లోకి తెచ్చిన ప్రతి పాలసీ విజయం మీపైనే ఉంటాయన్నారు.

యాక్షన్ ప్లాన్

99 రోజుల ప్రణాళిక – ముఖ్య తేదీలు

మార్చి 12: సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు శిక్షణ గ్రామ సభలో ఇందిరమ్మ ఇల్లు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, మహాలక్ష్మి, రుణమాఫీ లబ్దిదారులు, తదితర వాటిని నిర్వహించాలని అన్నారు.

ఏప్రిల్ 2: గ్రామ పంచాయితీ స్థాయి

ఏప్రిల్ 16: మండల స్థాయి

మే 2: నియోజకవర్గ స్థాయి

మే 22: జిల్లా స్థాయి

జూన్ 2: రాష్ట్ర స్థాయి

కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో నిర్వహించతలపెట్టిన అభివృద్ధి పథకాలు అమలు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో అన్ని శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులను ,శంకుస్థాపనలు, ,గృహ ప్రవేశాలు, తదితర అభివృద్ధి పనులను చేపట్టి జిల్లాను మొదటి దశలో ఉంచాలని తెలిపారు.

ఈ సమావేశం లో జిల్లా ూూ రాజేష్ చంద్ర, , అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాబలం

07 మార్చ్ 2026 శనివారం


## యుద్ధం కూడా ఎన్నికల అస్త్రమే

ఇరాన్ అణు కార్యకలాపాలు ఆపడం లేదని అమెరికా మిడిల్ ఈస్ట్‌లో అగ్ని పుట్టించింది. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై దాడులు చేస్తోంది. తొలిరోజు దాడిలోనే సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ మరణించాడు. దీంతో ఇరాన్ కూడా ప్రతిదాడులు తీవ్రతరం చేసింది. అమెరికాకు అండగా నిలిచిన సున్నీ జనాభా అధికంగా ఉండే గల్ఫ్ దేశాలపై వైమానిక దాడులతో విరుచుకుపడుతోంది. ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయాన్ని అటాక్ చేసింది. ఇక సౌదీ అరేబియాలోని ఆరామ్‌కో రిఫైనరీపై దాడిచేసింది. దీంతో ఆయిల్ ఉత్పత్తి, శుద్ధి నిలిచిపోయాయి. మరోవైపు ఆర్ముజ్ జలసంధి మూసివేసింది. ఈ క్రమంలో కేంద్రం గల్ఫ్ దేశాల్లోని భారతీయలను కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే చాలా మందిని స్వదేశానికి రప్పించింది. యుద్ధం నేపథ్యంలో దేశంలో ఆయిల్ సంక్షోభం తలెత్తకుండా ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ తరుణంలో దేశంలోని విపక్ష పార్టీలు లౌకికవాదం ముసుగులో మోదీ టార్గెట్‌గా కేంద్రంపై విమర్శలు చేస్తున్నాయి.ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని అమెరికా చంపేసిందని దీనిని ప్రధాని మోదీ ఖండించాలని కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ డిమాండ్ చేశారు. ఒక దేశా అధినేతను చంపితే మోదీ అమెరికాకు లొంగిపోయి మౌనం పాటిస్తున్నాడని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఇజ్రాయెల్, అమెరికా యుద్ధాన్ని ఖండించాలని డిమాండ్ చేశారు.ఖమేనీ హత్య తర్వాత ప్రపంచ వ్యాప్తంగా షియాలు నిరసన తెలిపారు. భారత దేశంలోని జమ్మూ కశ్మీర్‌లో, మిగతా కొన్ని ప్రాంతాల్లో నిరసన ర్యాలీలు తీశారు. జమ్మూ కశ్మీర్‌లో ర్యాలీ ఉద్రికతతకు దారితీసింది. అయితే విపక్షాలు ఈ ర్యాలీలకు మద్దతు తెలిపాయి. అయితే ఇదంతా ఎందుకుం అంటే తమ ఓటు బ్యాంకు అయిన ముస్లింల కోసమే. ఇరాన్ యుద్ధం సాకుతో ముస్లింలకు అండగా ఉండడంతోపాటు మోదీని టార్గెట్ చేయడం ద్వారా తమ ఓటు బ్యాంకు బలపడుతుందని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌తోపాటు వామపక్షాలు, ఇతర ప్రాంతీయ విపక్ష పార్టీలు భావిస్తున్నాయి.అయితే విపక్షాలు గమనించాల్సింది ఏమిటంటే.. ఈ యుద్ధం మొదట ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ మధ్య మొదలైంది. కానీ, తర్వాత ఇరాన్ సున్నీలను టార్గెట్ చేస్తూ గల్ఫ్ దేశాలపై దాడులు చేయడంతో ఇప్పుడు సున్నీలు, షియాల మధ్య యుద్ధంగా మారింది. మన దేశంలో ముస్లిం జనాభాలో 85 శాతం సున్నీలే. షియాలతోపాటు మిగతా చిన్నచిన్నచిన్న ఇస్లామిక్ మతాలు కలిపి 15 శాతం ఉన్నాయి. షియాలకు మద్దతు తెలుపుతున్న దేశంలోని విపక్ష పార్టీలు. 85 శాతం ఉన్న సున్నీలకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్నామన్న విషయాన్ని విస్మరిస్తున్నాయి.దేశంలోని కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్ అస్సాంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. బెంగాల్, అస్సాం, కేరళ రాష్ట్రాల్లో ముస్లిం జనాభా ఎక్కువ. ఇందులోనూ సున్నీలే 90 శాతం విపక్షాలు షియాలకు మద్దతుగా నిలవడం ద్వారా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సున్నీల ఓట్లు కోల్పోయే ప్రమాదం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. మోదీ వ్యతిరేక ముస్లింలు మాత్రమే విపక్షాలకు మద్దతు తెలుపుతారని, షియా వ్యతిరేక సున్నీలు మద్దతు ఇచ్చే అవకాశం ఉండదని పేర్కొంటున్నారు. ఇరాన్ అణు కార్యక్రమాలు నిర్వహిస్తోందని, శాంతియుతంగా చర్చలు జరిపినా మారడం లేదని అగ్రరాజ్యం అమెరికా యుద్ధం ప్రకటించింది. ఇజ్రాయెల్‌తో కలిసి యుద్ధం చేస్తోంది. తొలి రోజే ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీని చంపేసింది. దీంతో ఇరాన్ ప్రతిదాడులు చేస్తోంది. యూఏఈ, ఖతార్, బహ్రెయిన్‌లోని అమెరికా ఎయిర్‌బేస్‌లు, రాయబార కార్యాలయాలు, ఆర్థిక మూలాలు లక్ష్యంగా వైమానిక దాడులు చేస్తోంది. ఇజ్రాయెల్‌పైనా యుద్ధం కొనసాగిస్తోంది. ఒమాన్ మినహా ఏడు ముస్లిం దేశాలు అమెరికా అనుకూలంగా ఉండటంతో యుద్ధం సుదీర్ఘంగా సాగే అవకాశం కనిపిస్తోంది. 'ఖమేనీ హత్య పరిణామాలు తీవ్రంగా ఉంటాయి, శత్రువులు ఏడ్వాల్సిందే' అని ఇరాన్ వార్నింగ్ ఇచ్చింది. 'ఆపరేషన్ ట్రూ ప్రామిస్?4' పేరుతో పశ్చిమాసియాలో 27 అమెరికా స్థావరాలపై, యూఏఈలో జబెల్ అలీ పోర్టు, అబుదాబి విమానాశ్రయం, బుర్జ్ ఖలీఫాపై క్షిపణులు ప్రయోగించారు. బహ్రెయిన్, కువైట్‌లో సైరన్లు మోగిపోయాయి. ఇదిలా ఉంటే ఈ యుద్ధం నుంచి భారత్ కూడా చాలా విషయాలు తెలుసుకోవాలి. అందులో ముఖ్యమైనవి ఐదు.ఇజ్రాయెల్ ఐరన్ డోమ్ నుంచి సౌదీ, యూఏఈ, ఖతార్ వరకు ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు ఈ యుద్ధంలో పూర్తిగా విఫలమయ్యాయి. చైనా నుంచి తెచ్చుకున్న ఇరాన్ సిస్టమ్ కూడా డ్రోన్‌లు, క్షిపణులను అడ్డుకోలేదు, హెచ్చరికలు ఇవ్వలేదు. దుబాయ్, షార్జా, బహ్రెయిన్‌లో అమెరికా బేస్‌లు ఒకేసారి దాడి ఎదుర్కొన్నాయి. భారత్‌తోపాటు ప్రపంచ దేశాలు ఈ సాంకేతికతలపై పునరాలోచన చేయాలి.ఇరాన్ ప్రజల మద్దతు, మిసైల్ స్టాక్ ఉన్నంతవరకు ఇరాన్ పోరాటం కొనసాగించే అవకాశం కనిపిస్తోంది. పరాజయం అంగీకరించే సూచనలు కనిపించడం లేదు. సుదీర్ఘ యుద్ధంతో అమెరికా, ఇరాన్‌తోపాటు అమెరికా మద్దతు ఇస్తున్న ముస్లిం దేశాలు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉంది. ఇరాన్ 'యుద్ధం మీరు మొదలుపెట్టారు, మేం ముగింపు పలుకుతాం' అని హెచ్చరిస్తోంది.ఇక ఈ యుద్ధంలో న్యూక్లియర్ శక్తి ఉన్న పాకిస్తాన్ ఆటలో అరటిపండుగా మారింది. సౌదీతో డిఫెన్స్ అగ్రిమెంట్ చేసుకుంది. యూఏఈతో కూడా రక్షణ ఒప్పందాలు చేసుకుంటూ ఇజ్రాయెల్ పక్షాన హమాస్‌కు వ్యతిరేకంగా సిద్ధమైంది. ఏ పక్షాన అని తెలియకుండా మౌనంగా ఉంది. మరోవైపు ఎవరూ పాకిస్తాన్‌ను సాయం అంగడం లేదు. కనీసం పట్టించుకోవడం లేదు.రంజాన్ మాసంలో జరిగిన యుద్ధం షియాలను ఇరాన్ పక్షాన, సున్నీలను (సౌదీ, యూఏఈ తదితరులు) అమెరికా?ఇజ్రాయెల్ వైపు నడిపింది. ఖమేనీ మరణానికి షియాలు ప్రపంచవ్యాప్తంగా నిరసనలు చేశారు, సున్నీలు మౌనంగా ఉన్నారు. ముస్లిం ఐక్యతకు ఈ యుద్ధం తీవ్ర దెబ్బ తీసింది.మొత్తంగా భారత దేశంలో విపక్షాల తీరు చూస్తుంటే.. యుద్ధం సాకుతో ఓటు బ్యాంకు పెంచుకునే ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తోంది. అలా కాకుండా దేశం కోసం, అదే సమయంలో తమకు అనుకూలంగా ఉండే అంశాలపై మాట్లాడితే కొంత లబ్ధి కలుగుతుంది.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**యాదగిరిగుట్ట మార్చ్ 6 ప్రజా బలం ప్రతినిధి**పట్టణం 3వ వార్డులో ఎక్కల పద్మ లబ్ధిదారురాలి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం నిర్వహించగా, లబ్ధిదారురాలి కుటుంబానికి పట్టుబట్టలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో ప్రజాపాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్లను అందిస్తున్నామని అన్నారు.ప్రతి పేద కుటుంబం గౌరవంగా జీవించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలిలో హీలియం గ్యాస్ బెలూన్ పేలి నలుగురికి తీవ్ర గాయాలు



హైదరాబాద్ మార్చ్ 6 : నగరంలోని గచ్చిబౌలిలో ప్రమాదం చోటు చేసుకుంది. హీలియం గ్యాస్ బెలూన్ పేలి నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ ప్రాంగణంలో ఈ ఘటన చోటు చేసుకుంది. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చి 6** యాదగిరిగుట్ట పట్టణంలోని ఆర్టీసీ బస్ డిపోలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారి సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత పాల్గొన్నారు




ఈ సందర్భంగా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.మహిళ కండక్టర్ల కు చీరలు అందజేశారు. అనంతరం ఆలేరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళ కాంగ్రెస్ నాయకురాళ్లతో కలసి మహిళ దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు.. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.

మహిళల సాధికారత కోసం ప్రభుత్వం మరియు సామాజిక సంస్థలు కలిసి పనిచేయాలని పేర్కొన్నారు.అలాగే మహిళల కృషిని ప్రశంసిస్తూ, వారి అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.లిఅంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని ఆర్టీసీ బస్ డిపోలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారి సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత పాల్గొన్నారుఈ సందర్భంగా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.మహిళ కండక్టర్ల కు చీరలు అందజేశారు. అనంతరం ఆలేరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళల తో కలిసి పాల్గొన్నారు

## కోట్లు ఖర్చుచేసి కేరళలో ఫుల్ పేజీ యాడ్స్ ఇవ్వడంపై హరీష్ రావు ఆగ్రహం



హైదరాబాద్ మార్చ్ 6 : కాంగ్రెస్ ప్రభుత్వం వృద్ధులను సైతం తీవ్ర ఇబ్బందుల పాలు చేసింది అని బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. పెన్షన్ పెరుగుతుందని ఎదురు చూసిన వృద్ధులకు నిరాశే మిగిలిందని అన్నారు. కోట్లు ఖర్చుచేసి కేరళలో ఫుల్ పేజీ యాడ్స్ ఇవ్వడంపై హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..రూ.4,000 పెన్షన్ ఇస్తాం అని హామీ ఇచ్చి గాలికొదిలేసిందని, వికలాంగులకు పెన్షన్ పెంచడానికి చేతులు రాని సిఎం రేవంత్ రెడ్డి కు కేరళ పత్రికల్లో యాడ్స్ ఇవ్వడానికి చేతులు ఎలా వచ్చాయి? అని హరీష్ రావు ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ను చెల్లించడం చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం.. కేరళలో మాత్రం తమది అద్భుత పాలన అనే పబ్లిసిటీ చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ఫేక్ పబ్లిసిటీ కోసం తెలంగాణ ప్రజల సొమ్మును వాడుకుంటున్నారని, ఇతర రాష్ట్రాల్లో తగలెయ్యడానికి మీకే హక్కు ఉంది? అని ప్రశ్నించారు. తెలంగాణలో అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ ఖాతా నుంచి కేరళ ప్రభుత్వానికి తిరిగి చెల్లించాలని, కాంగ్రెస్ ట్రాప్ లో పడొద్దని కేరళ ప్రజలకు హరీష్ రావు విజ్ఞప్తి చేశారు

## గళం ఎత్తిన గీతం... బీసీ హక్కుల కోసం సంస్కృతిక గర్జన...

### పాటలతో బీసీ ఉద్యమానికి కొత్త ఊపు --

### సంస్కృతిక శక్తితో చైతన్యం పెంపు అవసరం – ఆర్. కృష్ణయ్య



హైదరాబాద్ మార్చ్ 6బీసీ వర్గాల హక్కుల సాధనలో సంస్కృతిక శక్తి కీలక పాత్ర పోషిస్తుందని ప్రముఖులు పేర్కొన్నారు. బీసీ కళామండలి జాతీయ అధ్యక్షుడు రామలింగం అధ్యక్షతన శుక్రవారం హైదరాబాద్‌లోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ ఆడిటోరియంలో తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన "ధూమ్ ధామ్" సంస్కృతిక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ వర్గాల హక్కుల సాధనలో చైతన్యోద్యమం అత్యంత కీలకమని అన్నారు. సమాజంలో మార్పు రావాలంటే కేవలం రాజకీయ చర్చలు, తీర్మానాలు సరిపోవని, ప్రజల్లో అవగాహన పెరగాలని పేర్కొన్నారు. ఆ అవగాహనను వేగంగా వ్యాప్తి చేయగల శక్తి సంస్కృతిక రంగానికి ఉందన్నారు.గతంలో జరిగిన అనేక సామాజిక ఉద్యమాల్లో పాటలు, జానపద కళారూపాలు ప్రజలను సంఘటితం చేశాయని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కూడా ఉద్యమ గీతాలు ప్రజల్లో విశేష ఉత్సాహాన్ని నింపాయని అన్నారు. అదే విధంగా బీసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కుల కోసం జరుగుతున్న పోరాటాన్ని ప్రజలకు చేరవేయడంలో కళాకారులు ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొని ఉద్యమానికి సంస్కృతిక దిశ ఎంత అవసరమో వివరించారు.ఈకార్యక్రమం లో గుజ్జ సత్యం,నీలం వెంకటేష్,అనంతయ్య,రాజేందర్, మోడీ రందావ్,పగిల్ల సతీష్,నికెల్ పటేల్, బాలయ్య, శివ,ఆంజనేలు తదితరులు పాల్గొన్నారు,.

# ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి చర్యలు

## రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ, కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 06 :** ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్ నాయకపు వినయ్ కుమార్,3వ వార్డు కౌన్సిలర్ అంబటి శంకర్ లతో కలిసి హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ...ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు వరకు 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని, గ్రామస్థాయి, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి,జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి లలో అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని,ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయడం జరుగుతుందని, వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో ప్రజల సౌకర్యార్థం సి సి రోడ్లు, మరుగు కాలువలు,త్రాగునీటి కొరకు బోర్ వెల్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డుకు 15 లక్షల రూపాయల చొప్పున అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, ఆయా వార్డులలో నెలకొన్న సమస్యలపై పూర్తి వివరాలతో నివేదిక రూపొందించి సమర్పించాలని తెలిపారు. శంకుస్థాపన చేసిన కార్యక్రమాల పనులను ప్రారంభించి నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అధికారులు ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని,ప్రజల సమస్యలను ఓపికగా ఆలకించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కొరకు ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, మహిళల ఆర్థిక అభివృద్ధ దిశగా రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, అర్హత గల మహిళలకు వచ్చే విడతలో ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల కార్యక్రమంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని,వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా నీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.నగర అభివృద్ధి, డి ఎం ఎఫ్ టి,సిఎస్ఆర్ నిధుల ద్వారా చెన్నూర్ మున్సిపాలిటీని అభివృద్ధి చేసి మోడల్ టౌన్ గా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలను భాగస్వాములను చేయడం జరుగుతుందని,పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి,పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించడం జరుగుతుందని, ఉపయోగకరమైన చెత్తను వేరుచేసి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు.సి సి రోడ్లు,మురుగు కాలువల పనులను వేగవంతం చేస్తామని, చెన్నూర్ లో చేపట్టిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని,త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అనంతరం అందరిచే ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞ చేయించారు.చెన్నూర్ పట్టణంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ లో 50 లక్షల రూపాయల నిధులతో ఫంక్షన్ హాల్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





# ౯౯ రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక: శాసనసభ సభాపతి




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి6:** శుక్రవారం రంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులకు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై జిల్లా ఇన్చార్జి మంత్రి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ పి.మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్లు నారాయణ రెడ్డి, మను చౌదరి, దీపక్ తివారి, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ల ఆధ్వర్యంలో ప్రధాన అంశాలపై చర్చించి అవగాహన కల్పించడం జరిగింది.

ఈ సందర్భంగా శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు మంచి పేరు వస్తుందని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు జవాబుదారి తనంతో పని చేయాలని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి ఐటీ, పరిశ్రమల మరియు వాణిజ్య శాఖ మంత్రి మాట్లాడుతూ.. రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో జవాబుదారీ తనంతో ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి తెలిపారు. 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమం అందని వారిని గుర్తించి నిర్లక్ష్యం వహించకుండా అమలు కాని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి అధికారులకు సూచించారు.

శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... 99 రోజుల పాటు చేపట్టే ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో 10 అంశాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రజల వద్దకే అధికారులు వస్తున్నారన్నారు. ఇప్పటికీ రేషన్ కార్డులు, ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లను కేటాయించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలిపారు.

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 హామీలను నెరవేర్చే దిశగా పని చేస్తామన్నారు. జిల్లాలోని 5 నియోజకవర్గాలకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా స్థాయిలో అధికారులను సమన్వయం చేసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. హౌసింగ్ ద్వారా ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు చెల్లింపులు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని గురుకుల పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా, మండల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యమైన భోజనాన్ని అందించే దిశగా పనిచేస్తామని ఆయన తెలిపారు. ఈ అవగాహన సమావేశంలో శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, శంకరయ్య, వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిలతో పాటు వివిధ శాఖల చైర్మన్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టడం అదృష్టంగా భావిస్తున్నా మంత్రి దామోదర్ రాజనర్సింహా .



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 06 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా** :మాదిగ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో, ఎస్సీ వర్గీకరణను, రాష్ట్రంలో అమలు చేస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు,ఈసమావేశంలో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, లక్ష్మణ్ కుమార్, ఎంపీ కడియం కావ్య, శాసనసభ్యులు మాజీ మంత్రి కడియం శ్రీహరి, వేముల వీరేశం, తోట లక్ష్మీనారాయణ, కాలే యాదయ్య, కాంతారావు, ప్రొఫెసర్ కాసిం, మేడి రమేష్ ప్రొఫెసర్ గడ్డం మల్లేశం , తాహసిల్దార్ రాధా,లు పాల్గొన్నారు.






ఈ సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గారి ఆదేశాల మేరకు రాష్ట్ర శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు,ఎస్సీ వర్గీకరణ పై,సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును దేశంలో అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు, ఎస్సీ వర్గీకరణ పోరాటం సుదీర్ఘంగా సాగిందన్నారు, రాజకీయంగా ఎంతో ఒత్తిడి ఉన్న,రాష్ట్రంలో వర్గీకరణ అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారికి దక్కిందన్నారు, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు....

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**అందోల్ మండల్ మార్చి 6 ఫాస్ట్ న్యూస్ ప్రతినిధి** జోగిపేట, సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లో జోగిపేట మున్సిపల్ పట్టణంలో ఇంద్రనగర్ కాలనీలో మూడవ వార్డు లో కౌన్సిలర్ మత్రి అరుణకుమారి చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మత్రి అరుణ కుమారి మాట్లాడుతూ గ్రామంలో మన వార్డు సంబంధించినటువంటి ఎవరికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా తక్షణమే నా దృష్టికి తేవాలని కోరారు. అలాగే కిచెనపల్లి వరలక్ష్మి/ గోపాల్ ఇందిరమ్మ ఇల్లుకు, భూమి పూజచేసి ముగ్గు వేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాడు మెంబర్, మున్సిపల్ సిబ్బంది , కాలనీవాసులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 06 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** ఆందోల్ మండల్ జోగిపేట,పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక, 99,రోజుల కార్యచరణ భాగంలో కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ 20 వార్డులో ఉన్నటువంటి ప్రతి సమస్య విషయంగురించి, కౌన్సిలర్లను అడిగి తెలుసుకున్నారు, కౌన్సిలర్లు కూడా తమ వార్డులో ఉన్నటువంటి సమస్యల గురించి, మున్సిపల్ చైర్మన్ మరియు కమిషనర్ కు అవిన్నపించారు, కౌన్సిలర్లు చెప్పినటువంటి ప్రతి విషయాలు, 99 రోజుల కార్య చరణ ప్రణాళికలో, కమిషనర్ రవీందర్ నెరవేరుస్తామని హామీ ఇచ్చారు,అలాగేమున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, మాట్లాడుతూ ప్రతి వార్డు లో ఉన్నటువంటి సమస్యలను వెంటనే దగ్గరుండి చేయిస్తామని హామీ ఇచ్చారు, ఎవరికైతే ఇందిరమ్మ ఇండ్లు లేవో, ఇంటిస్థలము ఉన్నటువంటి వాళ్లకు నా-1 లిస్టులో కట్టుకోవడానికి మొదటి ప్రాధాన్యత,అలాగే ఇంటి స్థలము మరియు ఇల్లు లేనటువంటి వాళ్లకు నా-2 లిస్ట్ లో,మిగతా వారిని నా-3 లిస్టులో చేర్చామని చెప్పారు,అలాగే మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆదేశాల మేరకు బహదూర్ ఖాన్ ఫంక్షన్ హాల్, ముదిరాజ్ సంఘం, ఎస్సీ కమిటీ హాల్, ప్రహరి గోడ, మరియు డ్వాక్రా మహిళలకు సంబంధించినటువంటి, జోగిపేట్ మరియు అందోల్ మహిళా సంఘాశీ ఏర్పాటుకు,మరియు మిగతా పనులకు మంత్రి నిధులు కేటాయించారని కార్యక్రమంలోతెలియజేశారు,అలాగే 99 రోజుల కార్యచరణ,ప్రణాళికలో అందరూ కలిసికట్టుగా, పనిచేద్దామని, కౌన్సిలర్లకు మున్సిపల్ సిబ్బందికి చెర్మెన్ తెలియజేశారు,ఈ కార్యక్రమంలో,కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు......

# శ్రీవారిని దర్శించుకున్న కవిత దంపతులు

తిరుమల తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం తన భర్త అనిల్ తో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. గురువారం సాయంత్రం అలిపిరి మెట్ల మార్గం ద్వారా కాలినడకన తిరుమలకు చేరుకున్నారు.

కవిత మాట్లాడుతూ నేను నాలుగు సంవత్సరాలుగా పడుతున్న మనో వేదన స్వామి వారి దయతో తీరిపోయింది. సత్యం, న్యాయం , ధర్మం మావైపు ఉందని నేను చెప్తూ వచ్చాను.. స్వామి వారి దయతో కంప్లీట్ గా క్లీన్ చిట్ వచ్చింది.. అందుకే కాలినడకన వచ్చి స్వామివారికి మొక్కు చెల్లించుకున్నాను. తెలంగాణ ప్రజల పక్షాన తెలంగాణ ఇంటి పార్టీగా పని చేయడానికి రానున్న రోజుల్లో రాజకీయ పార్టీ ఏర్పాటు చేయబోతున్నాం.. ఆ పార్టీకి స్వామి వారి ఆశీస్సులు, దయ ఉండాలని కోరుకున్నాను. తెలంగాణ, ఆంధ్రా ప్రాంతాలుగా విడిపోయినా ప్రజలుగా కలిసి ఉండాలని, బాగుండాలని కోరుకున్న.. తెలంగాణ, ఆంధ్రా రాష్ట్రాలు, ప్రజలు బాగుండాలని స్వామి వారిని కోరుకున్నానని అన్నారు.

# అభివృద్ధికి అవరోధంగా ఉన్న చట్టాల రద్దు

**13 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్ పై త్వరలో నిర్ణయం**

**ఫ్యాక్షనిజం, నక్సలిజం పోయి..రప్పా రప్పా రాజకీయం వచ్చింది**

**నాడు ప్రభువా క్షమించు అన్న జగన్..కల్తీ నెయ్యితో ఘోర అపచారం చేసి ఏడుకొండల వాడిని క్షమాపణ అడగలేదేం**

**5 కోట్ల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అసెంబ్లీలో చర్చలు, నిర్ణయాలు**

**ప్రజాప్రతినిధులు వ్యక్తిగత ప్రవర్తనతో ప్రభుత్వానికి ఇబ్బందులు తేవొద్దు**

**ద్రవ్య వినిమయ బిల్లు సహా వివిధ అంశాలపై శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం**

**ఆత్మనిర్భర్- వికసిత్ భారత్ సంకల్పంపై చేసిన తీర్మానానికి శాసనసభ ఆమోదం**



అమరావతి, ఫిబ్రవరి 6 : సామాజిక మాధ్యమాల కారణంగా 13 ఏళ్ల లోపు పిల్లలు నష్టపోకుండా నిషేధించే అంశాన్ని పరిశీలిస్తున్నామని త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీనికి సంబంధించి 90 రోజుల్లో విధి విధానాలు ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు. సామాజిక మాధ్యమాల్లో విచ్చల విడితనంపై మంత్రి నారా లోకేష్ లోకేశ్ అధ్యయనం చేసి కొన్ని సిఫార్సులు చేశారని సీఎం అన్నారు. శాసనసభలో ద్రవ్య వినిమయ బిల్లుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. గత పాలకుల అస్తవ్యస్త విధానాల కారణంగా సంక్షోభంలో పడిన రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి వైపు నడిపిస్తున్నామని ఆయన అన్నారు. వివిధ అంశాలపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'గత పాలనలో అన్ని వ్యవస్థలు ధ్వంసమయ్యాయి. గడచిన 20 నెలల్లో కష్టాలు, సమస్యల్ని అధిగమించి రాష్ట్రాన్ని గాడిలో పెట్టాం. విధ్వంసం నుంచి వికాసం వైపు, సంక్షోభం నుంచి సంక్షేమం వైపుగా రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశాం. 15 రోజుల పాటు జరిగిన శాసనసభలో ఐదు కోట్ల మంది ప్రజల భవిష్యత్తు గురించి చర్చలు జరిగాయి. భావితరాల భవిష్యత్ నిర్ణయించేలా ఈ సమావేశాల్లో చర్చలు, నిర్ణయాలు జరిగాయి. విభజన వల్ల, గత పాలకుల విధ్వంసం వల్ల నష్టపోయిన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ సహకారంతో కీలకమైన నిర్ణయాలు తీసుకుని ప్రజలకు మేలు చేస్తున్నాం. గత ఎన్నికల్లో కూటమి తరపున పోటీ చేసిన అభ్యర్థుల్లో 94 శాతం మంది గెలవటం మా అందరిపై ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనం. ఎన్డీఏ పక్షాలన్నీ పూర్తి సఖ్యతతో ప్రజలకు అవసరమైన నిర్ణయాలు తీసుకుంటున్నాం' అని ముఖ్యమంత్రి తెలిపారు.

**ప్రజలు ఓటేస్తేనే అధికారం..ప్రతిపక్షం**

'తీవ్ర అగమ్య గోచరంగా మారిపోయిన రాష్ట్ర భవిష్యత్తును తిరిగి నిర్మించేలా, గట్టెక్కించే బాధ్యత తీసుకున్నాం. రూ.3.32 లక్షల కోట్లతో బడ్జెట్‌ను ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టాం. ఎన్డీఏ పార్టీలన్నీ పూర్తి సమన్వయంతో వెళ్ల బట్టే అనుకున్నది సాధించగలిగాం. ప్రతిపక్షంలో ఉన్న పార్టీ శాసన సభకు రాకుండా తప్పించుకు తిరుగుతోంది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే శాసనసభకు వస్తామని చెప్పటం ఏమిటి.? ప్రజలు ఓట్లు వేస్తేనే అధికారం, ప్రతిపక్ష హోదా వస్తాయి. ఈ నిబంధనలన్నీ రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నాయి. ఇవన్నీ తెలియకుండానే రాజకీయం చేస్తున్నారు. గత పాలనలో అన్ని వ్యవస్థలూ ధ్వంసం అయ్యాయి. అలాంటి పరిస్థితిని చక్కదిద్ది గాడిన పెట్టాం. 92 కేంద్ర ప్రాయోజిత పథకాలను నిర్వీర్యం చేశారు. కేంద్రం నిధులు దారి మళ్లించారు. ఒక్క జల జీవన్ మిషన్‌లోనే రూ.85 వేల కోట్లు రావాల్సి ఉంటే కేవలం రూ.25 వేల కోట్లు మాత్రమే ప్రతిపాదనలు పెట్టారు. ఆ పథకానికి 5 ఏళ్లలో చేసిన ఖర్చు కేవలం రూ.2,500 కోట్లు మాత్రమే. మేం అధికారంలోకి వచ్చాక పథకం సమయాన్ని పొడిగించాలని కోరాం. ఇంటింటికీ కుళాయి ఇచ్చేలా ఈ జల్ జీవన్ మిషన్‌ను ప్రణాళిక చేశాం. దీనిపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను అభినందిస్తున్నాను.' అని ముఖ్యమంత్రి తెలిపారు.

**అధిక వడ్డీలకు ప్రభుత్వ ఆస్తులు తాకట్టు ప్రజాధనం దుర్వినియోగం**

'ప్రజలకు మెరుగైన సుపరిపాలన ఇచ్చేందుకు నిరంతరం పోరాటం చేశాం. గత పాలకులు ప్రభుత్వ ఆస్తులు కూడా తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు. ఎమ్మార్వో ఆఫీసు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సర్క్యూట్ హౌస్ లాంటి ఆస్తులను తాకట్టు పెట్టారు. 12, 13 శాతంతో అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి ప్రభుత్వ ఆర్థిక వనరుల్ని దుర్వినియోగం చేశారు. రూ.43,298 కోట్ల విలువైన అప్పులకు ప్రభుత్వం రీ షెడ్యూలు చేయించాం. తద్వారా రూ.328 కోట్ల మేర ఆదా అవుతుంది. మరో రూ.1 లక్ష కోట్ల మేర అప్పులు కూడా రీ షెడ్యూలు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. దీని వల్ల రూ.1,658 కోట్ల వెసులుబాటు వస్తుంది. ఈ నిధులతో మరో సంక్షేమ పథకాన్ని అమలు చేసే అవకాశం ఉంటుంది. ఒక వ్యక్తి తన స్వార్థంతో రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును ధ్వంసం చేసేశారు. గోదావరి పుష్కరాల కంటే ముందే ప్రాజెక్టును జాతికి అంకితం చేసి నీళ్లు ఇస్తాం. కేంద్ర సహకారంతో అమరావతి రాజధానిని ట్రాక్‌లో పెట్టాం. మూడేళ్లలో రాజధానికి ఓ రూపు వస్తుంది. వచ్చే సమావేశాలకు ఎమ్మెల్యేలు, మంత్రులు రాజధానిలోని వారి క్వార్టర్లలో ఉండేలా చర్యలు చేపడుతున్నాం. కేంద్ర నిధులతో విశాఖ ఉక్కును కాపాడుకున్నాం. తొలిసారి విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల్లోకి వచ్చింది. స్టీల్ ప్లాంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి సహకారాన్ని అందిస్తోంది' అని ముఖ్యమంత్రి తెలిపారు.

**గత పాలనలో ట్రూ అప్.. కూటమి వచ్చాక ట్రూడౌన్**

'రాష్ట్రానికి నీటి భద్రత అత్యంత ముఖ్యమైన అంశం. 20 నెలల్లో దీనికి అనుగుణంగా చర్యలు తీసుకున్నాం. హంద్రీనీవాకు రూ.3850 కోట్లు ఖర్చు చేసి కుప్పం వరకూ నీళ్లు తీసుకెళ్లాం. అనంతపురం లాంటి జిల్లాకు 55 టీఎంసీల నీటిని తీసుకువెళ్లాం. ప్రస్తుతం వేసవి వచ్చినా 628 టీఎంసీల నీరు వివిధ రిజర్వాయర్లలో నిల్వ ఉంది. సమర్ధ నీటి నిర్వహణతోనే ఇది సాధ్యమైంది. భూగర్భజలాలు కూడా రాష్ట్రవ్యాప్తంగా గణనీయంగా పెరిగాయి. రాష్ట్రంలో 2.96 మీటర్ల మేర భూగర్భజలాలు పెరిగేలా వివిధ సంరక్షణా చర్యలు చేపట్టాం. భూగర్భ జలాలు పెరగటం వల్ల వ్యవసాయ విద్యుత్ వినియోగం తగ్గింది. ఆ మేరకు వ్యయాన్ని ఆదా చేసుకున్నాం. ఎన్ని ఇబ్బందులు ఉన్నా కరెంటు ఛార్జీలు పెంచబోమని ఎన్నికల ముందు చెప్పిన మాటను నిలబెట్టుకున్నాం. గత పాలకులు రూ.32 వేల కోట్ల కరెంటు ఛార్జీల భారం ప్రజలపై మోపారు. ట్రూ అప్ భారం వేస్తే చరిత్రలో తొలిసారి మేం ట్రూడౌన్ చేశాం. రూ.4420 కోట్ల మేర ట్రూ అప్ భారాన్ని ప్రజలపై మోపకుండా చర్యలు తీసుకున్నాం. పీఎం సూర్యఘర్ ద్వారా ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సౌర ప్యానెళ్లు ఏర్పాటు చేసి ఇంటిపైనే విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. యూనిట్ కొనుగోలు ధరను రూ. 5.19 నుంచి 4.80కు తగ్గించేలా చర్యలు చేపట్టాం. అగ్రిటెక్‌తో వ్యవసాయ రంగ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం. రూ.1 లక్ష కోట్లతో ఉమ్మడి ప్రకాశం సహా రాయలసీమ జిల్లాలను హార్టీ కల్చర్ హబ్‌గా పూర్వోదయ పథకం కింద అభివృద్ధి చేస్తాం' అని సీఎం తెలిపారు.

**ప్రతీ కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు**

'ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు ఇవ్వాలనే పది సూత్రాలతో 2047 స్వర్ణాంధ్ర విజన్ రూపకల్పన చేశాం. ఆర్ధిక అసమానతలు తగ్గించేలా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోంది. త్వరలోనే ప్రతీ కుటుంబానికి ఫ్యామిలి బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టం కార్డును కూడా జారీ చేస్తాం. కేంద్రం, రాష్ట్రం అందించే పథకాలన్నిటినీ ఈ కార్డు ద్వారా ఇంటిగ్రేట్ చేస్తాం. రాష్ట్రంలో 25 నూతన పాలసీలు తీసుకురావటం ద్వారా రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. వీటితో 23 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం ఉంది. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం. సర్క్యులర్ ఎకానమీతో వ్యర్థాల ద్వారా సంపద సృష్టిస్తున్నాం. ఇటీవలే వివాదాల పరిష్కారించేలా మధ్యవర్తిత్వంపై ఓ సదస్సు జరిగింది. మధ్యవర్తిత్వంపై దృష్టి పెట్టాలని సూచనలు వచ్చాయి. వివాదం పరిష్కారం అయితే రూ.10 వేల ప్రోత్సాహకం ఇవ్వాలని నిర్ణయించాం. రాష్ట్రంలో అభివృద్ధికి అవరోధంగా ఉన్న నాలా చట్టాన్ని రద్దు చేసి అవినీతిని కట్టడి చేశాం. జన్ విశ్వాస్ ద్వారా పాత చట్టాలను రద్దు చేస్తున్నాం అవసరమైన మార్పులు చేస్తున్నాం. దీనికి సంబంధించి బిల్లుకు కూడా శాసనసభ ఆమోదం తెలిపింది. గత పాలకులు ఐదేళ్లలో 884 కి.మీ సీసీ రోడ్లు, 234 కిలోమీటర్ల బీటీ రోడ్లు మాత్రమే వేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక గ్రామీణ ప్రాంతాల్లో 4,998 కిలోమీటర్ల సీసీ రోడ్లను కేవలం 20 నెలల్లో పూర్తి చేయించేలా డిప్యూటీ సీఎం చర్యలు తీసుకున్నారు. పల్లె పండుగ, అడవి తల్లి బాట పేరిట గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం జరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా గోశాలలు నిర్మాణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణం కూడా జరుగుతోంది. 9 కోట్ల పని దినాలు కల్పించేలా కూడా ఉపముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారు. నరేగా నుంచి వీబీజీ రామ్ జీ పథకానికి మార్పు జరిగింది. బడ్జెట్ తగ్గకుండా ఆ పథకాన్ని సమర్ధంగా వినియోగించుకుంటామని ముఖ్యమంత్రి అన్నారు.

**వైట్ కాలర్ క్రైమ్స్, సోషల్ సైకోలు అరాచకం**

'స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర విజన్ తయారు చేసుకున్నాం. అభివృద్ధి వికేంద్రీకరణ జరిగేలా నిర్ణయం తీసుకుంటున్నాం. మూడు ప్రాంతాల్లో ఎకనామిక్ రీజియన్లు ఏర్పాటు చేస్తున్నాం. సుప్రీంకోర్టు అనుమతితో కర్నూలుకు హైకోర్టు బెంచ్ సాధించుకునేలా చర్యలు తీసుకుంటాం. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో 5 లక్షల మంది మహిళల్ని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే అంశంపై సంకల్పం చేస్తాం. ఉగాదికి 3 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తాం. హెల్తీ, వెల్తీ హ్యాపీ సొసైటీగా ఏపీని తీర్చిదిద్దేలా కార్యాచరణ చేపడుతున్నాం. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తున్నాం. ప్రిడెక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో ప్రజారోగ్యాన్ని సంరక్షించేలా చర్యలు తీసుకుంటున్నాం. వైట్ కాలర్ క్రైమ్స్, డిజిటల్ క్రైమ్స్, సైకోలు సోషల్ మీడియాలో అరాచకం చేస్తున్నారు. మహిళలపై నేరాలకు పాల్పడితే వారికి అదే చివరి రోజు అవుతుందని హెచ్చరిస్తున్నాను. మావోయిస్టులను కట్టడి చేశాం, ఫ్యాక్షనిజం రూపుమాపాం తద్వారా ప్రగతి సాధించాం' అని సీఎం తెలిపారు.

**పెళ్లికి వెళ్లి రప్పా రప్పా అంటూ దాడులు చేయడం ఎక్కడి సంస్కృతి?**

'రాష్ట్రంలో ఇప్పుడు కొత్తగా రప్పా రప్పా రాజకీయం వచ్చింది. ఓ రాజకీయ నాయకుడు పర్యటన చేస్తే రప్పా రప్పా అంటున్నారు. పెళ్లికి వెళ్లి రప్పా రప్పా అంటూ దాడులు చేయాలా? భద్రత కోసం వెళ్లిన ఎస్ఐ గాయపడినా పట్టించుకోవటం లేదు. గంజాయి, డ్రగ్స్, బ్లేడ్ బ్యాచ్‌లను పక్కన పెట్టుకుని తిరిగే నాయకుడు ఎక్కడైనా ఉంటారా? కటౌట్లకు పొట్టేళ్లతో రక్తాభిషేకం చేయటం ఏమిటి? ఇంత నేరుగా హింసను ప్రోత్సహిస్తారా?. పోస్టు మార్టానికి కారకులైన వారు పోస్టు మార్టానికే వెళ్తారు. రాష్ట్రంలో ఈ విధ్వంస యాత్రలు ఏమిటి, టైర్లు కింద మనుషుల్ని తొక్కించి నింద ప్రభుత్వంపై వేస్తారు. పరామర్శలకు వెళ్లి బలప్రదర్శనలు చేయటం ఏమిటి. 5 కిలోమీటర్ల దూరాన్ని 6-7 గంటల పాటు ప్రయాణిస్తారా ఎవరైనా.? ప్రతిపక్షంలో ఉండి పెట్టుబడులు రాకుండా ఇష్టానుసారం మాట్లాడుతున్నారు మేం అధికారంలోకి వస్తే పెట్టుబడులు రద్దు చేస్తామంటూ హెచ్చరికలు చేయటం ఏమిటి? దేశంలో ఏ రాజకీయ పార్టీ ఈ విధంగా వ్యవహరించలేదు' అని సీఎం వ్యాఖ్యానించారు

**రెండు కొండలన్నప్పటి నుంచే కుట్రలు**

'తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదాన్ని గత పాలకులు అపవిత్రం చేశారు. ఇది తెలియకుండా జరిగిన వ్యవహారం కాదు. కుట్రతోనే కావాలని చేసిన నేరం. ఏడు కొండలను రెండు కొండలు చేసినప్పటి నుంచే ఈ కుట్ర కొనసాగుతోంది. ఎన్డీడీబీ ఇచ్చిన నివేదిక కూడా అది కల్తీ నెయ్యి అని స్పష్టంగా తేల్చి చెప్పింది. దేశ వ్యాప్తంగా హిందూ మఠాలు, పీఠాలు ముక్త కంఠంతో వ్యతిరేకించినా కనీసం ఆ పార్టీ క్షమాపణ చెప్పలేదు. ప్రభువా క్షమించు అంటూ సాక్షి పత్రికలో పెద్ద ఎత్తున వార్తలు రాయించుకున్న వ్యక్తి తిరుమల నైవేద్యం కల్తీ చేసి ఏడుకొండల స్వామికి క్షమాపణలు చెప్పరా? మత సామరస్యాన్ని గౌరవించకుండా.. క్షమాపణ చెప్పకుండా దౌర్జన్యం చేస్తున్నారు. శాసనమండలిలోనూ ఇదే అంశంపై గొడవ చేసి హిందువుల మనోభావాలు దెబ్బతీస్తారా?' అని సీఎం నిలదీశారు.

**వ్యక్తిగత ప్రవర్తనతో చెడ్డ పేరు తేవొద్దు**

పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధాలతో మన మార్కెట్లు ప్రభావితం అవుతున్నాయి. ఎగుమతులు పడిపోవటంతో అరటి ధర తగ్గిపోయింది. చమురు ధరల వల్ల కూడా ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంటుంది. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రజాప్రతినిధులు వ్యవహరించాలి. ప్రజాప్రతినిధులు-అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని కోరుతున్నాను. కూటమిగా వెళ్లి ప్రజల మద్దతుతోనే అంతా గెలిచామని గుర్తుంచుకోవాలి. వ్యక్తిగత ప్రవర్తన వల్ల ప్రభుత్వానికి, పార్టీలకు ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని కోరుతున్నాను. 15 ఏళ్ల పాటు ఎన్డీఏ కూటమి కొనసాగితేనే రాష్ట్రానికి మంచి జరుగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పదేపదే చెబుతున్నారు. కూటమిగా మనకు ఓ అజెండా ఉంది. 2029లోనూ మనం గెలిచి 2047 లక్ష్యాలను సాధించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# మొక్కలునాటిన సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక









**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, మార్చి, 06: నేటి నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రజా పాలనా – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మాసాబ్ ట్యాంక్ లోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో పరిసరాలను కార్యాలయంలోని ప్రతి సెక్షన్ తనిఖీ చేసారు. అనంతరం అధికారులు సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి సెక్షన్ లో ఉన్న ఫైళ్లను సక్రమంగా పరిశుభ్రంగా నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న ఫైళ్ళను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. నిర్దేశించిన కాలం అనంతరం పాత వార్షిక ఫైళ్లను స్టోర్ రూమ్ నందు క్రమపద్ధతి లో భద్రపరచాలని తెలిపారు. బీరువాలు డెస్కులో రన్నింగ్ ఫైల్స్ మాత్రమే ఉండాలని స్పష్టం చేశారు. అధికారులు సెక్షన్ ఉద్యోగులు గదులను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కిషోర్ బాబు,అడిషనల్ డైరెక్టర్ డి.ఎస్.జగన్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ వి. రాధా కిషన్ ఆర్ఐలు జె. రాములు, పి. జయరాం మూర్తి, ఉప సంచాలకులు యం. మధు సూదన్, వై. వెంకటేశ్వర్లు, ఎస్.ఏ, హష్మి, రాజరెడ్డి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవిశ్వాసం ఎటు పోతుందో...

విజయవాడ, మార్చి 6, ఏపీల శాసనమండలి చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు రంగం సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. శాసనసభకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గైర్హాజరవుతూ వస్తోంది. శాసనమండలిలో మాత్రం సంఖ్యా బలం ఉండడంతో గట్టి ప్రతాపమే చూపుతోంది. ఆ పార్టీకి చెందిన మోసేన్ రాజు మండలి చైర్మన్ గా ఉండడంతో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రాధాన్యం దక్కుతోంది. ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలు చేయని ప్రయత్నం అంటూ లేదు. అయితే ఈ క్రమంలో ప్రభుత్వాన్ని నియంత్రిస్తూనే వైసీపీ సభ్యులకు సభలో అవకాశం ఇస్తున్నారు అన్నది చైర్మన్ మోసేన్ రాజు పై ఉన్న ఆరోపణ. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తుండడంతో ఎలాగైనా మండలి చైర్మన్ ను దించేయాలని కూటమి భావిస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది.అయితే నేరుగా కూటమి అవిశ్వాస తీర్మానం పెడితే రాజకీయంగా చెడ్డ పేరు వస్తుందని భావించి? తమ చేతికి మట్టి అంటకుండా ఆ అయిదుగురు ఎమ్మెల్సీలతో అవిశ్వాస తీర్మానం పెట్టించాలని కూటమి ప్రభుత్వం సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఏడాదిన్నర కిందట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓ ఐదుగురు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. అయితే వారి రాజీనామాలను ఆమోదిస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి శాసనమండలిలో బలం తగ్గిపోతుంది. అందుకే చైర్మన్ వారి రాజీనామాలను ఆమోదించకుండా తీవ్ర జాప్యం చేస్తూ వస్తున్నారు. అయితే ఆ ఎమ్మెల్సీ లంతా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు మండలి చైర్మన్ వారి వాదనలను తాజాగా విన్నారు. అయితే ఏ నిర్ణయం తీసుకోలేదు. అందుకే అవిశ్వాసం పెట్టేందుకు ఆ ఐదుగురు ఎమ్మెల్సీలు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది.శాసనమండలిలో సంఖ్యాపరంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన బలం ఉంది. ఆ పార్టీకి ప్రస్తుతం 32 మంది ఎమ్మెల్సీల బలం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే అందులో ఓ ఐదుగురు రాజీనామా చేయగా ఆమోదానికి నోచుకోలేదు. అయితే ఎక్కడ అనర్హత వేటు పడుతుందోనని చాలామంది ఎమ్మెల్సీలు వెనక్కి తగ్గుతున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం ఈ ఐదుగురు ఎమ్మెల్సీలతో పాటు మరికొందరు టిడిపి కూటమి వైపు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అందుకే ఈ ఐదుగురితో అవిశ్వాస తీర్మానం పెట్టించి.. మండలి చైర్మన్ ను గద్దె దించితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇవ్వొచ్చు అన్నది కూటమి ఆలోచన. అయితే వైసీపీకి చెందిన ఒకరిద్దరు బలమైన ఎమ్మెల్సీలను తమ వైపు తిప్పుకునేందుకు కూటమి ప్రయత్నాల్లో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. రాజకీయ ఆర్థిక ప్రయోజనాలతో ఒకరిద్దరు ఎమ్మెల్సీలు వైసీపీకి గుడ్ బై చెబుతారని ప్రచారం నడుస్తోంది. ఒకవేళ మండలి చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గితే.. ఏపీ రాజకీయాల్లో ఒక సంచలనమే. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# హఠాత్తుగా ఆనంద బోస్ రాజీనామా

కోల్ కత్తా, మార్చి 6, (న్యూస్ పల్స్) పశ్చిమ బెంగాల్ గవర్నర్ సి.వి. ఆనంద బోస్ గురువారం తన పదవికి రాజీనామా చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన, రాష్ట్రపతికి తన రాజీనామా లేఖను సమర్పించారు. 2022 నవంబర్‌లో బాధ్యతలు చేపట్టిన ఆయన, సుమారు మూడున్నరేళ్ల పాటు పదవిలో కొనసాగారు. రాజీనామా అనంతరం ఆయన స్పందిస్తూ, గవర్నర్ కార్యాలయంలో నేను తగినంత సమయం గడిపాను అని క్లుప్తంగా వ్యాఖ్యానించారు. అయితే, రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల తరుణంలో ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక లోతైన రాజకీయ కారణాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.ఆనంద బోస్ పదవీకాలం మొదటి నుంచి అధికార తృణమూల్ కాంగ్రెస్‌తో విభేదాలతోనే సాగింది. ముఖ్యంగా యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల నియామకం, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, పంచాయతీ ఎన్నికల హింస వంటి అంశాలపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో ఆయన నేరుగా తలపడ్డారు. ప్రభుత్వం పంపిన పలు బిల్లులను పక్కన పెట్టడం ద్వారా ఆయన రాజ్‌భవన్‌ను ఒక సమాంతర ప్రభుత్వం లా నడుపుతున్నారని టీఎంసీ నేతలు తీవ్రంగా విమర్శించేవారు. ఈ క్రమంలో మమతా బెనర్జీపై ఆయన పరువు నష్టం దావా కూడా వేయడం రాజకీయంగా పెను దుమారం రేపింది.ఆనంద బోస్ పదవిలో ఉండగానే అత్యంత వివాదాస్పదమైన లైంగిక వేధింపుల ఆరోపణలను ఎదుర్కోవాల్సి వచ్చింది. 2024 మే నెలలో రాజ్‌భవన్‌కు చెందిన ఓ తాత్కాలిక మహిళా ఉద్యోగిని, గవర్నర్ తనను వేధించారని కోల్‌కతా పోలీసులకు ఫిర్యాదు చేయడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై మమతా బెనర్జీ స్పందిస్తూ, రాజ్‌భవన్‌లో మహిళలకు భద్రత లేదు అని ఘాటుగా విమర్శించారు. దీనికి ప్రతిగా గవర్నర్ తన నిజాయితీని నిరూపించుకోవడానికి రాజ్‌భవన్ సీసీటీవీ ఫుటేజీని బహిరంగంగా ప్రదర్శించి ఆరోపణలను ఖండించినప్పటికీ, ఆ మచ్చ ఆయన పదవీకాలాన్ని వెంటాడింది.

బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్న తరుణంలో ఆనంద బోస్ నిష్క్రమణ ప్రాధాన్యత సంతరించుకుంది.

రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉంటూనే రాజకీయంగా తీవ్ర విమర్శలు ఎదుర్కోవడం, మరోవైపు కేంద్రం పంపే కొత్త గవర్నర్ ఎవరనే దానిపై ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. మమతా బెనర్జీ ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి పెంచుతూ వచ్చిన ఆనంద బోస్, పదవికి దూరమవ్వడం టీఎంసీకి కొంత ఊరటనిచ్చే అంశమైనప్పటికీ, ఎన్నికల వ్యూహాల్లో ఇది ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి.

# దటీజ్ రేవంత్



హైదరాబాద్, మార్చి 6, తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి తన రాజకీయ చాణక్యాన్ని, అధిష్టానం వద్ద తనకున్న తిరుగులేని పట్టును నిరూపించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ వంటి మహా సముద్రంలో ఎందరో సీనియర్ తిమింగలాల ఎత్తుగడలను చిత్తు చేస్తూ, తన అత్యంత సన్నిహితుడు వేం నరేందర్ రెడ్డికి రాజ్యసభ బెర్త్ ఖరారు చేయించుకోవడంలో ఆయన సక్సెస్ అయ్యారు. ఇది కేవలం ఒక సీటు కేటాయింపు మాత్రమే కాదు, ఢిల్లీ పీఠంపై రేవంత్ ముద్ర ఏ స్థాయిలో ఉందో చాటిచెప్పే పరిణామం.కాంగ్రెస్ పార్టీలో ఒక సామెత ఉంది ? “ఢిల్లీలో చక్రం తిప్పడం అందరికీ సాధ్యం కాదు” అని. కానీ రేవంత్ రెడ్డి ఆ సామెతను తిరగరాస్తున్నారు. తాజాగా రాజ్యసభ అభ్యర్థుల ఎంపికలో రేవంత్ రెడ్డి తన పంతాన్ని నెగ్గించుకోవడం ద్వారా పార్టీలో తనదే ‘పైచేయి’ అని స్పష్టం చేశారు. దాదాపు 16 మంది సీనియర్ నేతలు రాజ్యసభ రేసులో పోటీ పడినా, అంతిమంగా ముఖ్యమంత్రి తన మిత్రుడు వేం నరేందర్ రెడ్డి వైపే అధిష్టానాన్ని మొగ్గు చూపేలా చేయగలిగారు.వి. హనుమంతరావు, జీవన్ రెడ్డి, కుసుమ కుమార్ వంటి హేమాహేమీలు ఈ సీటు కోసం తీవ్రంగా శ్రమించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్వయంగా ఢిల్లీకి వెళ్లి కుసుమ కుమార్ లేదా వీహెచ్ పేర్లను ప్రతిపాదించి చక్రం తిప్పాలని చూశారు. మరోవైపు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దరఖాస్తుల కట్టలతో అధిష్టానం చుట్టూ తిరిగారు. కానీ, రేవంత్ రెడ్డి వ్యూహం ముందు ఇవేవీ పారలేదు. ఇటీవల రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చినప్పుడు ఈ విషయంపై దాటవేత ధోరణి ప్రదర్శించడం వెనుక ఉన్న మర్మం.. రేవంత్ రెడ్డితో చర్చించాకే తుది నిర్ణయం తీసుకోవాలనే సంకేతమే అని ఇప్పుడు స్పష్టమవుతోంది.వేం నరేందర్ రెడ్డి, రేవంత్ రెడ్డిల స్నేహం దశాబ్దాల నాటిది. జడ్పీటీసీ స్థాయి నుంచి మొదలైన వీరి ప్రస్థానం టీడీపీ, బీఆర్ఎస్ మీదుగా కాంగ్రెస్ వరకు కొనసాగింది. రేవంత్ రెడ్డి కష్టాల్లో ఉన్నప్పుడు, రాజకీయ సంక్షోభాల్లో ఉన్నప్పుడు నరేందర్ రెడ్డి వెన్నుదన్నుగా నిలిచారు. ప్రస్తుతం సీఎం పేషీలో కీలక వ్యక్తిగా, ప్రభుత్వ సలహాదారుగా ఉన్న నరేందర్ రెడ్డిని ఢిల్లీకి పంపడం ద్వారా, అక్కడ తనకంటూ ఒక నమ్మకస్తుడైన ప్రతినిధి ఉండాలని రేవంత్ భావించారు. ప్రభుత్వానికి సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తి చేయించుకోవడానికి ఈ నిర్ణయం ఎంతో దోహదపడుతుంది.ఈ పరిణామాన్ని దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాలంతో పోలిస్తే రేవంత్ వేగం ఆశ్చర్యపరుస్తుంది. వైఎస్సార్ తన ఆత్మబంధువు కేవీపీ రామచంద్రరావుకు రాజ్యసభ సీటు ఇప్పించుకోవడానికి ఐదేళ్లు వేచి చూడాల్సి వచ్చింది. కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్ల లోపే తన మిత్రుడిని రాజ్యసభకు పంపగలిగారు. నాడు కేంద్రంలో కాంగ్రెస్ బలంగా ఉండటం వల్ల వైఎస్సార్‌కు కొంత పరిమితులు ఉండేవి, కానీ నేడు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న తరుణంలో.. తెలంగాణ లాంటి రాష్ట్రం నుంచి పార్టీని బలోపేతం చేస్తున్న రేవంత్ మాటకు అధిష్టానం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది.ఇటీవల ఏఐ డీప్ ఫేక్ వీడియోల ద్వారా రేవంత్ రెడ్డిని అధిష్టానం దూరం పెడుతోందని, ఖర్గే ఆయన్ని దగ్గరకు రానివ్వడం లేదని జరిగిన దుష్ప్రచారానికి ఈ నిర్ణయం ఒక గట్టి సమాధానం. ఢిల్లీలో ఒక సీటునుఅభిషేక్ మను సింఘ్వి వంటి మేధావికి కేటాయించి, మరో సీటును తన మిత్రుడికి దక్కించుకోవడం ద్వారా రేవంత్ తన బలాన్ని నిరూపించుకున్నారు.వరుసగా వచ్చే రాష్ట్రాల ఎన్నికలు, ముఖ్యంగా కేరళ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ నుంచి అందుతున్న సహకారం, రేవంత్ పనితీరు పట్ల రాహుల్ గాంధీకి ఉన్న నమ్మకం వెరసి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ కింగ్ గా మార్చాయి. ఎన్ని ఫిర్యాదులు, ఎంతమంది సీనియర్ల అసంతృప్తులు ఉన్నా.. విజేతగా నిలవడం రేవంత్ స్టైల్ అని మరోసారి రుజువైంది.

## ఈ నెల 8న ఇస్కాన్ సైబరాబాద్ ఆలయం భూమి పూజ

హైదరాబాద్ శాంతి,ఆధ్యాత్మిక చింతన మానవాళి లో పెరగాలని,ప్రపంచం లో ఒకరి పట్ల ఒకరు ప్రేమ దయ చూపాలని ఇస్కాన్ ఆకాంక్షిస్తుంది అని ఇస్కాన్ సైబరాబాద్ ఆలయ అధ్యక్షులు శ్రీరామధాస అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ సహకారం తో ఇస్కాన్ ఆలయ నిర్మాణార్థం మంజూరయిన స్థలం లో ఈ నెల 8న ఆదివారం ఇస్కాన్ సైబరాబాద్ ఆలయ పూజ నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి కొండా సురేఖ, శ్రీధర్ బాబు ఇంకా ప్రభుత్వ ముఖ్య పెద్దలు హాజరు అవుతారు అని తెలియజేసారు.




# మినీ మాల్దీవులుగా .. కృష్ణా నది బ్యాక్ వాటర్స్

మహబూబ్ నగర్ మార్చి 6, వీకెండ్‌లో ఎక్కడికైనా ట్రిప్ ప్లాన్ చేస్తున్నారా.. వరుస సెలవుల్లో మాల్దీవులు లాంటి ప్రదేశాలకు వెళ్లాలని అనుకుంటున్నారు.. తెలుగు రాష్ట్రాలు దాటి ఎక్కడికి వెళ్లినా ఖర్చుతో కూడుకున్న యాత్రే అవుతుంది. ముఖ్యంగా హైదరాబాద్‌లో ఉండే వారు తక్కువ బడ్జెట్‌లో మాల్దీవులను చూసి ఫీలింగ్ పొందడానికి ఓ ఆహ్లాదకరమైన ప్రదేశం ఉంది. అదే తెలంగాణ మినీ మాల్దీవులు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన సోమశిలను తెలంగాణ మినీ మాల్దీవులుగా పిలుస్తారు. జాతీయ ఉత్తమ గ్రామీణ పర్యాటక ప్రాంతంగా సోమశిలకు అవార్డు కూడా దక్కింది.కృష్ణా నది బ్యాక్ వాటర్స్ అందాలతో ముస్తాబైన ఈ ప్రాంతం, ఇప్పుడు పర్యాటకులకు మినీ మాల్దీవులుగా మారిపోయింది. నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని కొల్లాపూర్ సమీపంలో ఉన్న సోమశిల గ్రామం వద్ద కృష్ణా నది ఒక సముద్రాన్ని తలపిస్తుంది. శ్రీశైలం డ్యామ్ బ్యాక్ వాటర్స్ ఇక్కడ భారీ జలాశయంగా కనిపిస్తాయి. నల్లమల అటవీ శ్రేణుల మధ్యలో ఈ నీటి ప్రవాహం పర్యాటకులను మంత్రముగ్దులను చేస్తోంది. నగర జీవన ఒత్తిడి నుంచి ఉపశమనం పొందాలనుకునే వారికి సోమశిల ఒక ఫర్ఫెక్ట్ డెస్టినేషన్ అని చెప్పొచ్చు.సోమశిల ప్రాంతాన్ని పర్యాటకులను మంత్రముగ్దులను చేసేలా తీర్చిదిద్దారు. ఒక్కసారి ఈ ప్రాంతాన్ని సందర్శిస్తే.. మళ్లీమళ్లీ రావాలనిపించేలా ఈ ప్రాంతంలో ఆహ్లాదకర వాతావరణం ఉంటుంది. తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో అత్యాధునిక వసతులు కల్పించారు. నది తీరాన నిర్మించిన హరిత రిసార్ట్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. నదికి ఎదురుగా ఉండే కాటేజీల కిటికీల నుంచి చూస్తే నీటి అలలు పాదాలను తాకుతున్నాయా..? అన్నంత దగ్గరగా ప్రకృతి కనిపిస్తుంది. ఇక్కడ బోటింగ్ ప్రయాణం అత్యంత సాహసోపేతంగా, ఆహ్లాదకరంగా ఉంటుంది. కొండల మధ్య నీటిలో పడవలో ప్రయాణిస్తుంటే తియ్యని అనుభూతి కలుగుతుంది. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న క్రూయిజ్ బోట్లు పర్యాటకులను అద్దాల మర్రి వంటి సమీప ప్రాంతాలకు తీసుకెళ్తాయి.సోమశిల కేవలం విహారయాత్రకే పరిమితం కాదు.. ఆధ్యాత్మిక ప్రాంతం కూడా. ఇక్కడ వ శతాబ్దానికి చెందిన సుప్రసిద్ధ శ్రీ లలిత సోమేశ్వర స్వామి దేవాలయం కూడా ఉంది. 12 జ్యోతిర్లింగాలకు ప్రతీకగా ఇక్కడ 12 శివలింగాలు కొలువై ఉండటం విశేషం. ప్రతీ సంవత్సరం పుష్య బహుళ అమావాస్య రోజున ఇక్కడ జరిగే జాతరకు వేలాది మంది భక్తులు తరలివస్తారు. కృష్ణా నదిలో పవిత్ర స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుంటారు.సోమశిల ప్రాంతం హైదరాబాద్ నుంచి సుమారు 170 నుంచి 180 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. సొంత వాహనాల్లో వచ్చేవారు కొల్లాపూర్ మీదుగా ఈ ప్రాంతానికి చేరుకోవచ్చు. తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో విదేశీ పర్యాటక అనుభూతిని పొందవచ్చునని ఇక్కడికి వచ్చే పర్యాటకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వీకెండ్స్‌లో పర్యాటకుల రద్దీ ఎక్కువగా ఉండడంతో హరిత రిసార్ట్స్‌లో బస చేయాలనుకునేవారు ముందుగానే ఆన్‌లైన్ బుక్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# క్యూర్- ప్యూర్ రీజియన్ల అడుగులు

హైదరాబాద్ మార్చి 6, హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం ఓఆర్ఆర్ – ఆర్ఆర్ఆర్ మధ్య 1.10 లక్షల ఎకరాల్లో భారీ గ్రీన్‌బెల్ట్‌ను ఏర్పాటు చేస్తోంది. దీనిని 110 హరిత జోన్లుగా విభజించి ఆక్వా, అగ్రి బిజినెస్‌లను ప్రోత్సహించనుంది. రూ. 35 వేల కోట్లతో నిర్మిస్తున్న 340 కి.మీ రీజినల్ రింగ్ రోడ్డు ద్వారా 24 అర్బన్ క్లస్టర్లను అనుసంధానిస్తూ, కాలుష్య రహిత అభివృద్ధిని సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ చుట్టూ ఉన్న ప్రాంతాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా.. క్యూర్.. ప్యూర్.. రేర్ ప్రాంతాలుగా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తోంది. క్యూర్- ప్యూర్ రీజియన్ల మధ్యలో గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. దీని పరిధిలో అందుబాటులోకి వచ్చే లక్షా పది వేల ఎకరాల భూముల్లో చెరువులతో పాటు ఆక్వా కల్చర్, అగ్రి బిజినెస్ వంటి వ్యాపారాలను చేయవచ్చు. ఈ భూములను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో కానీ.. ప్రైవేటు, కార్పొరేటు సంస్థలకు లీజుకివ్వడం ద్వారా గానీ గ్రీనరీని పెంపొందించి ఆర్ఆర్ఆర్ లోపల భాగంలో సకాలంలో వర్షాలు కురిసేలా చర్యలు తీసుకోనున్నారు.ఓఆర్ఆర్ చుట్టూ ప్రస్తుతం అంతగా గ్రీన్‌బెల్ట్ లేకపోవడం, ఇండ్లు, పరిశ్రమలు పెరుగుతుండడంతో కాలుష్యం పెరుగుతుందని చెబుతున్నారు. ఓఆర్ఆర్- ఆర్ఆర్ఆర్ మధ్యలో గ్రీన్‌బెల్ట్ వల్ల ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఔటర్ రింగు రోడ్డు, రీజినల్ రింగురోడ్డు మధ్య 110 ప్రాంతాలను హరిత జోన్లుగా ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గ్రీన్‌బెల్ట్‌కు కేటాయించనున్న 1.10లక్షల ఎకరాలను 110 గ్రీన్‌జోన్లుగా విభజించనున్నారు. ఇలా విభజిస్తే.. ప్రతి 3.5 కిలోమీటర్లకు ఒక హరిత జోన్ ఏర్పాటు కానుంది. ఇందులో ఆక్వా, అగ్రి బిజినెస్, చెట్లతో ప్రతి జోన్ ప్రాణవాయువు కేంద్రంగా మార్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు.ఇక రీజినల్ రింగు రోడ్డును రూ. 35 వేల కోట్ల వ్యయంతో 340 కిలో మీటర్ల మేర నిర్మిస్తున్నారు. 24 అర్బన్ క్లస్టర్లు, 208 గ్రామాలను కనెక్ట్ చేస్తున్నారు. దక్షిణ తెలంగాణ పరిధిలో 182 కి.మీ గ్రీన్‌ఫీల్డ్ రింగ్‌రోడ్డు ప్రధాన రహదారిగా మారనుంది. ఔటర్ రింగు రోడ్డుతో పాటు చౌటుప్పల్, శివన్నగూడ, కందుకూరు, ఆమన్‌గల్, చేవెళ్ల, శంకర్‌పల్లి, సంగారెడ్డి మీదుగా వెళ్లనుంది. ఉత్తర తెలంగాణ పరిధిలో 158 కి. మీ మేర ఈ రోడ్డును నిర్మిస్తున్నారు. గజ్వేల్, సంగారెడ్డి, నర్సాపూర్, తూప్రాన్, యాదాద్రి, ప్రజ్ఞాపూర్, భువనగిరి మీదుగా చౌటుప్పల్ వద్ద ఈ రోడ్డు కలుస్తుంది. ప్రస్తుతం ఆ ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయి.

# పంచాయతీల్లో కొత్త సర్పంచ్ , పాత సర్పంచ్

వరంగల్, మార్చి 6, తెలంగాణ పంచాయతీల్లో కొత్త పంచాయితీలు నెలకొంటున్నాయి. పెండింగ్ బిల్లుల చెల్లింపులకు సంబంధించి పాత సర్పంచ్‌లు, కొత్త సర్పంచ్‌ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంటోంది. తాము అప్పులు తెచ్చి డబ్బులు ఖర్చు పెట్టి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేశామని.. కేంద్ర, రాష్ట్రాల నుంచి వచ్చిన నిధులను పెండింగ్ బిల్లులు చెల్లింపుల కింద ఇవ్వాలని పాత సర్పంచ్‌లు డిమాండ్ చేస్తున్నారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులకే నిధులన్నీ అయితే అభివృద్ధి ఏం చేయాలంటూ కొత్త సర్పంచ్‌లు తలలు పట్టుకుంటున్నారు.తెలంగాణలో దాదాపు 2 ఏళ్ల ఆలస్యంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. జనవరి నెలలోనే గ్రామాల్లో కొత్త పాలక వర్గాలు ఏర్పడి.. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లతో పాలన సాగుతోంది. తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆలస్యం చేయడంతో.. కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయకుండా పెండింగ్‌లో ఉంచింది. ఎన్నికలు పూర్తి అయిన తర్వాత మాత్రమే వాటిని రిలీజ్ చేస్తామని తేల్చి చెప్పింది. దీంతో ఇటీవల ఎన్నికలు పూర్తై గ్రామాల్లో కొత్త సర్పంచ్‌లు వచ్చిన తర్వాత.. దశల వారీగా 15వ ఆర్థిక సంఘం నిధులను కేంద్రం విడుదల చేస్తోంది. అదే సమయంలో గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులను కేటాయిస్తోంది. ఇక్కడే ఇప్పుడు అసలు సమస్య మొదలైందిపలు విడతల్లో కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు సుమారు రూ. 1,034 కోట్ల నిధులను ఇటీవలె విడుదల చేసింది. ఇప్పుడు ఈ నిధుల గురించే.. కొత్త సర్పంచ్‌లు, పాత సర్పంచ్‌లకు మధ్య తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. తాము గతంలో సర్పంచ్ హోదాలో గ్రామాల్లో చేపట్టిన మౌలిక సదుపాయాలు కల్పించామని.. వైకుంఠధామాలు, డ్రైనేజీలు, క్రీడా ప్రాంగణాలు వంటి అభివృద్ధి పనులు చేసినట్లు పాత సర్పంచులు చెబుతున్నారు. ఆ పనులకు అప్పట్లో బిల్లులు రాకపోవడంతోతీసుకొచ్చిన అప్పులకు వడ్డీలు పెరుగుపోతున్నాయని పాత సర్పంచ్‌లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దాపు రూ.1,000 కోట్లకు పైగా పాత బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం విడుదలైన నిధులపై తమకే హక్కు ఉంటుందని తేల్చి చెబుతున్నారు. ఇక.. కొత్త సర్పంచ్‌లు మాత్రం వాటికి ససేమిరా అనడంతో అసలు వివాదం మొదలైంది. తాము పంచాయతీ ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చి, గ్రామాలను డెవలప్ చేస్తామని ప్రజలకు మాట ఇచ్చామని.. ఇప్పటివరకు వచ్చిన నిధులు మొత్తాన్ని పాత బకాయిలకే చెల్లిస్తే.. ఇక గ్రామాల్లో అభివృద్ధి ఎలా చేయాలంటూ ప్రశ్నిస్తున్నారుతాము అధికారంలోకి వచ్చీ రాగానే.. కేంద్రం నుంచి విడుదలైన నిధులను ఇవ్వకపోతే.. ఇక గ్రామ పంచాయతీలను ఎలా నడపాలంటూ ప్రశ్నిస్తున్నారు. గ్రామాలను అభివృద్ధి చేయడం కోసం కొత్త పనులు ప్రారంభించకుండా కేవలం పెండింగ్ బకాయిలు తీర్చడానికే తాము కొత్తగా పదవుల్లోకి వచ్చామా అంటూ కొత్త సర్పంచ్‌లు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.పెండింగ్ నిధుల్లో కేంద్రం కొంత మాత్రమే విడుదల చేయడం.. అందులో చాలా వరకు పాత బకాయిలు చెల్లించడానికే ఉపయోగించడం వల్ల.. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, స్ట్రీట్ లైట్స్ వంటి అత్యవసర పనులు చేసేందుకు కూడా నిధులు లేకుండా పోతున్నాయని కొత్త సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని.. కేంద్రం నుంచి పెండింగ్‌లో ఉన్న మిగతా నిధులను కూడా త్వరగా విడుదలయ్యేలా చూడాలని తెలంగాణ గ్రామ సర్పంచుల సంఘం విజ్ఞప్తి చేస్తోంది.నిధుల విషయంలో కొత్త, పాత సర్పంచ్‌ల విషయంలో ఈ ఉద్రిక్తత తలెత్తడంతో తెలంగాణ రాష్ట్ర పంచాయ తీరాజ్ శాఖ మంత్రి సీతక్క స్పందించారు. గతంలో గ్రామాల్లో చేపట్టిన తాగునీరు, పారిశుద్ధ్య పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను.. తాజాగా విడుదలైన నిధుల నుంచి చెల్లించాలని మంత్రి సీతక్క స్పష్టం చేసింది. అదే సమయంలో పంచాయతీల్లో అందుబాటులో ఉన్న నిధుల్లో నుంచి గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వాలని సూచించారు.

# విధేయతకు పెద్ద పీట

మహబూబ్ నగర్, మార్చి 6, కాంగ్రెస్ పార్టీలో 'హైకమాండ్' అంటే ఒకప్పుడు అది ఒక భయం, ఒక భక్తి. కానీ తెలంగాణలో మాత్రం ఇప్పుడు సీన్ మారింది. అప్పట్లో వైఎస్సార్ తన ఆత్మబంధువు కేవీపీ కోసం అధిష్ఠానాన్ని ఎలా ఒప్పించేవారో.. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే రూట్ మ్యాప్ ఫాలో అవుతున్నట్లు కనిపిస్తోంది.పాపం ప్రియాంక గాంధీ గారు ఎంతో ఆశగా వంశీచంద్ రెడ్డి పేరును సిఫార్సు చేశారట. "మా వంశీకి ఒక అవకాశం ఇవ్వండి" అని ఆమె కోరితే.. "లేదు మేడమ్, మా 'వేం' ఉంటేనే మాకు క్షేమం" అని రేవంత్ రెడ్డి మొండికేసినట్లు సమాచారం. మొత్తానికి అధిష్ఠానం పట్టును రేవంత్ తన 'పట్టు'దలతో సడలించారు. ఢిల్లీ పెద్దల మాట నెగ్గకపోయినా, రేవంత్ మాట నెగ్గడంతో గాంధీ భవన్‌లో ఇప్పుడు కొత్త నినాదం వినిపిస్తోంది: "హైకమాండ్ ఇచ్చేది బి-ఫామ్ మాత్రమే.. అభ్యర్థిని తేల్చేది మాత్రం రేవంత్ అన్నే!"ఇక అభ్యర్థుల ఎంపిక చూస్తే.. కాంగ్రెస్ పార్టీకి కోర్టుల్లో కష్టమొచ్చినా, పొలిటికల్ కోర్టులో తలనెప్పి వచ్చినా గుర్తొచ్చే ఏకైక పేరు అభిషేక్ మను సింఘ్వీ. ఆయనకు సీటు ఇవ్వకపోతే కాంగ్రెస్ ఫైళ్లు కదిలేలా లేవు, అందుకే ఆయనకు మళ్ళీ 'పెద్దల సభ' టికెట్ ఖరారైంది. కానీ అసలు కిక్కు ఇచ్చింది మాత్రం వేం నరేందర్ రెడ్డి ఎంపికే!రేవంత్ రెడ్డి కష్టాల్లో ఉన్నా, కారాగారంలో ఉన్నా వెన్నంటి ఉన్నందుకు నరేందర్ రెడ్డికి 'రాజ్య'యోగం పట్టింది. రెడ్డి కోటాకే పట్టం కట్టింది. "అన్నీ వేరే వాళ్ళకే ఇస్తున్నారు.. మా వాళ్ళ సంగతేంటి?" అని రేవంత్ వేసిన రెడ్డి కార్డు ముందు ప్రియాంక గాంధీ మార్కు పాలిటిక్స్ కూడా పని చేయలేదు.అసెంబ్లీలో ప్రతిపక్షం బిఆర్ఎస్ పరిస్థితి 'సైలెంట్ మోడ్'లో ఉండటంతో కాంగ్రెస్ అభ్యర్థులకు పోలింగ్ అవసరం లేకుండానే గెలుపు ఖాయమైపోయింది. నామినేషన్ వేయడమే ఆలస్యం.. గెలుపు గుర్రాలు రెడీ!ఢిల్లీలో చక్రం తిప్పే పెద్దల ముందు, తెలంగాణ 'రీజనల్' చక్రం గట్టిగా తిరిగింది. వంశీచంద్ రెడ్డికి ప్రియాంక హస్తం ఉన్నా.. వేం నరేందర్ రెడ్డికి మాత్రం రేవంత్ 'మస్తీ' తోడైంది!

# ఏసీబీ వలలో పామిడి సబ్ రిజిస్ట్రార్



అనంతపురం పామిడి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు జరిపారు. లంచం తీసుకుంటూ సబ్ రిజిస్టర్ రాధరమణ ఏసీబీ అధికారులకు చిక్కారు. ఇంటి రిజిస్ట్రేషన్ కోసం 25 వేల రూపాయలు ప్రేవేట్ వ్యక్తి వెంకటేశులు లంచం తీసుకున్నారు. సబ్ రిజిస్టర్ రాధరమణ లంచం తీసుకోమని చెప్పినట్లు ప్రేవేట్ వ్యక్తి వెంకటేశులు చెప్పిన ఏసీబీ అధికారులకు చెప్పారు. రాధారమణను కార్యాలయంలో ఏసీబీ డిఎస్పీ ప్రసాద్ రెడ్డి, సిఐ హమీద్ ఖాన్ విచారించారు. అనంతపురంలోని సబ్ రిజిస్టర్ ఇంట్లో కూడా ఏసీబీ అధికారులు సోదాలు జరిపారు. ఇంటికి తాళం వేసి సోదాలు చేసారు.

# ఈటెల దారెటు



హైదరాబాద్, కరీంనగర్, మార్చి 6, తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి.. గులాబీ పార్టీలో కీలక నాయకుడిగా ఎదిగిన ఈటెల రాజేందర్ అనివార్య పరిస్థితుల్లో అత్యంత అవమానకరంగా కారు పార్టీ నుంచి బయటికి వచ్చారు. ఆ తర్వాత కమలం పార్టీలో చేరారు. 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్, గజ్వేల్ నియోజకవర్గాలలో పోటీ చేసి ఓడిపోయారు. 2024 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి స్థానం నుంచి ఎంపీగా గెలిచారు.కమలం పార్టీలో ఉంటున్నప్పటికీ ఈటల రాజేందర్ కు సముచితమైన స్థానం లభించడం లేదని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో రాజేందర్ గులాబీ గూటికి వెళ్తారని సోషల్ మీడియాలో ప్రచారం కూడా జరుగుతుంది. అయితే ఆయన కాంగ్రెస్ లోకి వెళ్లే ఛాన్స్ ఉందని మొన్నటిదాకా ప్రచార జరిగినప్పటికీ.. అలాంటి అవకాశం లేదని ఆయన మద్దతుదారులు అంటున్నారు. పురపాలక ఎన్నికల్లో ఆయన కేవలం మల్కాజి గిరి స్థానానికి మాత్రమే పరిమితం అయ్యారు. కరీంనగర్ లో జోక్యం చేసుకోకూడదని ఇప్పటికే ఆయనకు అధిష్ఠానం చెప్పినట్టు తెలుస్తోంది. స్టార్ క్యాంపెనర్ గా ఆయనకు అవకాశం కల్పించినప్పటికీ.. ఎక్కడికక్కడ బంధనాలు విధించినట్టు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే మున్సిపల్ ఎన్నికల్లో తన వర్గాన్ని కాపాడుకోలేదనే భావన రాజేందర్ లో ఉందని ఆయన వర్గీయులు అంటున్నారు. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో హుజురాబాద్లో పట్టు కోసం రాజేందర్ ప్రయత్నించినట్టు తెలుస్తోంది.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తో ఈటల రాజేందర్ కు మధ్య ఉప్పు నిప్పు లాగా వ్యవహారం సాగుతోందని రాజకీయ వర్గాలలో ప్రచారం జరుగుతోంది. ఆ మధ్య బండి సంజయ్.. ఈటల రాజేందర్ పరోక్షంగా విమర్శలు కూడా చేసుకున్నారు. రాజేందర్ అయితే తన స్వరాన్ని పెంచి పేరు చెప్పకుండా బండి సంజయ్ వర్గం మీద తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తన నియోజకవర్గంలో వేలు పెడితే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.ఈ పరిణామాలు మొత్తం ఈటెల రాజేందర్ వర్గీయులలో అంతర్మథనానికి కారణమైనట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో పార్టీలో ప్రాధాన్యం లేనప్పుడు.. గుర్తింపు ఇచ్చే పార్టీలోకి వెళ్లాలని ఈటెల రాజేందర్ మీద ఆయన అనుచరులు తీసుకొస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. సోషల్ మీడియాలో అయితే ఈటెల రాజేందర్ కు గులాబీ పార్టీ నుంచి ఆహ్వానాలు అందుతున్నట్టు తెలుస్తోంది. అందువల్లే ఈటల రాజేందర్ మౌనంగా ఉంటున్నట్టు తెలుస్తోంది.గతంలో బిజెపిలో చేరికల కమిటీ చైర్మన్ గా రాజేందర్ పనిచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించారు. పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ఎంపిగా కూడా గెలిచారు. కానీ ఆయనకు కేంద్ర కేబినెట్లో చోటు లభించలేదు. దీనికి తోడు రాష్ట్ర అధ్యక్ష పదవి కూడా ఆశించారు. అది కూడా ఆయనకు దక్కలేదు. రామచంద్రరావుకు బిజెపి స్టేట్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వడం రాజేందర్ లో అసహనాన్ని కలిగించిందని ఆయన వర్గీయులు చెబుతుంటారు. తన ఆవేదనను అమిత్ షా వంటి నేతలతో చెప్పుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందని రాజేందర్ అనేక సందర్భాలలో తన అనుచరుల వద్ద వాపోయినట్టు తెలుస్తోంది.ఇటీవల స్థానిక ఎన్నికల్లో పార్టీ నాయకత్వం వ్యవహరించిన తీరు కూడా రాజేందర్ ను మనస్థాపానికి గురి చేసినట్టు సమాచారం. స్థానిక ఎన్నికల తర్వాత పార్టీలో రాజేందర్ అంత వ్యూహాత్మకంగా కనిపించడం లేదు. ఒకప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కీలకమైన నాయకుడిగా ఎదిగిన రాజేందర్.. ఇప్పుడు కేవలం మల్కాజ్ గిరి పార్లమెంటు స్థానానికి పరిమితం కావడానికి ఆయన వర్గీయులు జీర్ణించుకోలేకపోతున్నారు. పార్టీ అధిష్ఠానం కావాలని ఇలా చేసిందా? వేరే వ్యక్తుల ఒత్తిడి వల్ల ఇలా చేస్తోందా? అనే ప్రశ్నలు కార్యకర్తల్లో వ్యక్తం అవుతున్నాయి.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఉన్న మున్సిపల్ ఎన్నికలకు దూరంగా ఉండాలని రాజేందర్ ను పార్టీ అధిష్ఠానం ఆదేశించడం మింగుడు పడని విధంగా ఉందని ఆయన వర్గీయులు అంటున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఆయన వర్గీయులకు అంతగా ప్రాధాన్యం ఇవ్వకపోవడం కూడా రాజేందర్ ను మనస్థాపానికి గురి చేసినట్టు తెలుస్తోంది. స్టార్ క్యాంపెనర్ గా రాజేందర్ ను పేర్కొన్నప్పటికీ.. కరీంనగర్ జిల్లాలో వేలు పెట్టకూడదని చెప్పడం ఒకరకంగా ఆయన వేగానికి స్పీడ్ బ్రేకర్ వేయడం లాంటిదేనని కార్యకర్తలు అంటున్నారు. అధిష్ఠానం వైఖరితో రాజేందర్ సీరియస్ గా ఉన్నారని.. త్వరలోనే ఆయన వేరే నిర్ణయం తీసుకోబోతున్నారని తెలుస్తోంది.ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో తన వర్గీయులకు ప్రాధాన్యం దక్కకపోవడంతో వారంతా కూడా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరపున బరిలోకి దిగారు. దీనికి తోడు ఆ మధ్య సోషల్ మీడియాలో రాజేందర్ కు వ్యతిరేకంగా ప్రచారం జరిగింది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోనే హుజరాబాద్ అసెంబ్లీ స్థానం ఉంటుంది. ఈ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రాజేందర్ అనేక పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయనకు ప్రత్యేకమైన వర్గం కూడా ఉంది. బిజెపిలో రాజేందర్ చేరినప్పుడు వారు కూడా కాషాయం కండువా కప్పుకున్నారు. కరీంనగర్ పార్లమెంటు స్థానం నుంచి గెలిచిన బండి సంజయ్ ప్రస్తుతం ఇక్కడ కేంద్ర మంత్రిగా కొనసాగుతున్నారు. బండి సంజయ్, ఈటెల రాజేందర్ మధ్య కోల్డ్ వార్ ఉండేది. ఇప్పుడు ఆ గ్యాప్ మరింత పెరిగింది. వీరిద్దరి మధ్య సయోధ్య కుదరచడానికి అనేకమంది నేతలు ప్రయత్నించినప్పటికీ అంతగా సక్సెస్ కాలేదు.ఆమధ్య ఈటెల రాజేందర్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన కొంతమంది నేతలు హైదరాబాదులోని షామీర్పేట ప్రాంతంలో భేటీ అయినట్టు వార్తలు వస్తున్నాయి. వారందరికీ అండగా ఉంటానని బండి సంజయ్ హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. అయితే కొద్ది రోజులకే గ్రామపంచాయతీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో తన వర్గీయులను రాజేందర్ రంగంలోకి దింపారు. కొన్ని పంచాయతీలలో రెబల్ అభ్యర్థులుగా కూడా పోటీలో ఉంచారు.ఈ పరిణామాల నేపథ్యంలో ఈటల రాజేందర్ ను హుజరాబాద్ నియోజకవర్గం లోకి ప్రవేశించకుండా కేంద్ర మంత్రి బండి సంజయ్ వర్గం అడ్డుకున్నట్టు ప్రచారంలో ఉంది. ఈ పరిణామం రాజేందర్ ను ఇబ్బందికి గురి చేసిందని.. పార్టీ నాయకత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు రావడంతో ఆయన నియోజకవర్గానికి దూరంగా ఉంటున్నట్లు తెలుస్తోంది. దీంతో మల్కాజి గిరి పార్లమెంటు స్థానానికే రాజేందర్ పరిమితమయ్యారు. ఇటీవల సోషల్ మీడియాలో రాజేందర్ మీద తీవ్రస్థాయిలో పోస్టులు కనిపిస్తున్నాయి. వాటిపై ఆయన స్పందించారు. అవన్నీ కూడా పిచ్చోళ్ళు పెట్టే పోస్టులని ఆయన వ్యాఖ్యానించారు.ఇక అప్పట్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ పీ ఆర్ ఓ ను ఉద్దేశించి రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అప్పట్లో ఆ రాజేందర్ చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. అంతేకాదు తాను ఏ పార్టీలో ఉన్నాననే విషయం ప్రజలు తేల్చుకుంటారని రాజేందర్ అన్నారు. సోషల్ మీడియా పోస్టులు ఆధారంగా రాజకీయ నిర్ణయాలు తీసుకోవడం సరైన విధానం కాదని రాజేందర్ పేర్కొన్నారు. అయితే ఆయనకు గులాబీ పార్టీ నుంచి ఆహ్వానం లభించిందని.. త్వరలోనే ఆయన ఆ పార్టీలో చేరబోతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

# బిడ్డను ఉయ్యాలలో వదిలి..



## చెట్టుకు ఉరేసుకున్న దంపతులు

మహబూబ్ నగర్ జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. జంగమయ్య పల్లి గ్రామానికి చెందిన దంపతులు అప్పులు తీర్చే మార్గం కనిపించక, తమ పొలంలో పసిబిడ్డను ఉయ్యాలలో వేసి, చెట్టుకు ఉరివేసుకున్నారు. ఈ ఘటనలో భార్య అక్కడికక్కడే మృతి చెందగా, భర్త మృత్యువుతో పోరాడుతున్నాడు. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

హైదరాబాద్ బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. హోటల్ కత్రియాలో రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డి అధ్యక్షతన వేడుకలు జరిగాయి. ఎంపీ బన్సూరి స్వరాజ్ ముఖ్య అతిథిగా హాజరైయారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విశిష్ట అతిథిగా హాజరైయారు. వేడుకల్లో పెద్ద ఎత్తున మహిళా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాల్లో పారదర్శకత- సాంకేతికతతో అక్రమాలకు చెక్

హైదరాబాద్, మార్చి 6, తెలంగాణలో పాలనా యంత్రాంగాన్ని మరింత చైతన్యవంతం చేస్తూ, ప్రజా సంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన ఒక సమగ్రమైన రోడ్ మ్యాప్‌ను ఆవిష్కరించారు. 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాల్లో వార్డు సభ్యులు, సర్పంచుల నుంచి మేయర్ల వరకు ప్రతి ప్రజాప్రతినిధిని భాగస్వాములను చేయాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కేవలం అధికార యంత్రాంగమే కాకుండా, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమైనప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వం భావిస్తోంది. దీని కోసం జిల్లా కేంద్రాల్లో ప్రజాప్రతినిధులకు వారి విధులు, బాధ్యతలపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, అవసరమైన సమాచారాన్ని ప్రింటెడ్ మెటీరియల్ రూపంలో అందజేయనున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకే అందాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ఫేషియల్ రికగ్నిషన్ సాంకేతికత ప్రతి పథకంలో ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆసరా పింఛన్లలో ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆసరా పింఛన్లలో ఈ విధానాన్ని అమలు చేయడం ద్వారా సుమారు 3 లక్షల మంది అనర్హులను తొలగించింది ప్రభుత్వం. సాంకేతికతను సక్రమంగా వినియోగించుకపోవడం వల్ల గతంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుతూ, అర్హులైన ప్రతి పేదవాడికి న్యాయం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గ్రామ, వార్డు సభల్లో నూతనంగా మంజూరు చేసిన రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు రుణ మాఫీ వంటి పథకాల లబ్ధిదారుల వివరాలను బహిరంగంగా వెల్లడించాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు కలుగుతున్న లబ్ధిని లెక్కలతో సహా వివరించడం ద్వారా పాలనలో జవాబుదారితనం పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సంప్రదాయం నుంచి ఆధునికతవైపు తెలంగాణ అన్నదాతను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం బహుముఖ వ్యూహాన్ని అమలు చేస్తోంది. ముఖ్యంగా సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించడంపై ప్రత్యేక దృష్టి సారించింది. వ్యవసాయ పంప్‌సెట్ల స్థానంలో సోలార్ పంప్ సెట్? వాడటం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలని, ఇళ్లపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వారా ఆదాయం పొందే మార్గాలపై అవగాహన కల్పించాలని విద్యుత్ శాఖకు సూచించారు. వ్యవసాయం శాఖ కేవలం విత్తనాలు, ఎరువులు పంపిణీకే పరిమితం కాకుండా శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని సకాలంలో రైతులకు అందించే, ఏ నేలలో ఏ పంట వేస్తే లాభదాయకమో సూచించాలని ఆదేశించారు.

యూరియా యాప్‌లో ఉన్న సాంకేతిక ఇబ్బందులను తొలగించి, నానో యూరియా వినియోగాన్ని క్షేత్రస్థాయి ప్రదర్శనల ద్వారా రైతులకు చేరువ చేయాలని నిర్ణయించారు. నాణ్యమైన సేవల దిశగా రాష్ట్రంలోని ప్రభుత్వం వైద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఒక వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో ఉన్న 35 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను స్థానిక పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలతో అనుసంధానం చేయనున్నారు. మెడికల్ కాలేజీల్లో అందుబాటులో ఉన్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, నిపుణులైన వైద్యులు, ప్రొఫెసర్ల సేవలు సామాన్య ప్రజలకు కూడా అందేలా రిఫరల్ విధానాన్ని బలోపేతం చేయాలని సీఎం ఆదేశించారు. విద్యా రంగంలో సంస్కరణలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, డ్రగ్స్, ఈ-సిగరెట్ల వినియోగాన్ని అరికట్టే బాధ్యతను విద్యాసంస్థల యాజమాన్యాలకే అప్పగించారు. విద్యార్థుల మానసిక స్థితిని గమనిస్తూ వారికి సరైన మార్గదర్శనం చేసేందుకు ప్రతి ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో సైకాలజిస్ట్‌లను నియమించడం తప్పనిసరి చేయనున్నారు. మరోవైపు మధ్యాహ్నం భోజన పథంలో ఎక్కడా అంతరాయం కలగకుండా ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లులు చెల్లించాలని, విద్యార్థులకు పోషకాహారం అందేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.ప్రజాభద్రత, మౌలిక సదుపాయాలు రహదారి భద్రతకు పెద్దపీట వేస్తూ, రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారులపై గుంతలు, ప్రమాదకర ప్రాంతాల సమాచారం పంపేందుకు ఒక ప్రత్యేక వాట్సాప్ నంబర్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రజలు పంపేసమాచారం ఆధారంగా తక్షణమే మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించారు.

ఆర్టీసీ, సరకు రవాణా వాహనాల డ్రైవర్ల కోసం వారు నిరంతరం కలుసుకునే చోట్లే ఉచిత కంటి పరీక్షల శిబిరాలను నిర్వహించాలని రవాణా శాఖకు ఆదేశించారు. నగరాల్లోని వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లు, విద్యార్థి హాస్టళ్ల భద్రత, అనుమతులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, వాటి యాజమాన్యాలను జవాబుదారీ చేయాలని సూచించారు. హైదరాబాద్ వంటి నగరాల్లో ఓఆర్ఆర్ పరిసరాల్లో నిర్మాణ వ్యర్థాలను పారబోసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఏజెన్సీలను బాధ్యులను చేస్తూ జరిమానాలు విధించాలని ఆదేశించారు

# కూలిపోయిన సుఖోయ్ ఫైటర్ జెట్



గువహాటీ భారత వాయుసేనకు చెందిన సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధవిమానం కుప్పకూలింది. విషయాన్ని ఐఏఎఫ్ ధ్రువీకరించింది. అస్సాంలోని కర్బి ఆంగ్లాంగ్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. ప్రస్తుతం పైలట్ కోసం గాలిస్తున్నారు. శిక్షణ సమయంలో ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. నిన్న సాయంత్రం జోర్హాట్ వైమానిక స్థావరం నుంచి టేకాఫ్ అయిన కాసేపటికే సఖోయ్ రాడార్ నుంచి అదృశ్యమైంది. ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి 60 కిలోమీటర్ల దూరంలో విమానం కూలిందని అధికారులు పేర్కొన్నారు.

# ఇంద్రకీలాద్రిలో మహా కుంబాభిషేకం

విజయవాడ శుక్రవారం నాడు ఈ రోజు దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం లో 12సంవత్సరాలకు ఒక్కసారి దేవస్థానం మొత్తం శుద్ధి చేసే ప్రక్రియ నే మహా కుంబాభిషేకం అని అత్యంత వైభవం గా నిర్వహించారు. ఈఏ శ్రీనా నాయక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమనికి అశేష భక్త జనసందోహం వస్తారని ఆశిస్తున్నాం. భక్తలకు అన్ని వసతులు కల్పించామని ఎటువంటి ఇబ్బంధులకు గురికాకుండా భద్రత ఏర్పాట్లు నిర్వహించడం జరిగిందని వివరించారు.
ధర్మ కర్తల మండలి చైర్మన్ బొర్రా రాధా కృష్ణ (గాంధీ ) మాట్లాడుతూ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కుంభభిషేకం లో పాల్గొనడం చాలా ఆనందం గా ఉందని ఈ ఏడాది ఎంతో పవిత్రం గా భక్తులకు ఎటువంటి ఇబ్బందులకు తావివ్వకుండా అనేక భద్రత చర్యలు తీసుకున్నామని అన్నారు.

## ఫీజు బకాయిలు చెల్లించాలని బీసీ సంఘాల నిరసన

హైదరాబాద్ బీసీలకు మంత్రివర్గంలో అన్యాయం జరిగిందని , కనీసం రాజ్యసభలో బీసీలకు చోటు కల్పించపోవడం దురదృష్టకరమని ఎంపీ ఆర్ కృష్ణయ్య అన్నారు. బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు సతీష్ ఆధ్వర్యంలో విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ లక్డికాపుల్ లోని హైదరాబాద్ కలెక్టరేట్ ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. పేద కులాలు ఉన్నత చదువులు చదవడం సీఎం రేవంత్ రెడ్డికి ఇష్టం లేదని ఆరోపించారు. కాంట్రాక్టర్లలకు
వేల కోట్లు బిల్లు చేస్తున్నారని కానీ.. రీయింబర్స్మెంట్ విడుదల చెయ్యడానికి మీనా మేషాలు లెక్కిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించి విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ ఉద్యమం తరహాలో మరో ఉద్యమానికి విద్యార్థి లోకం సిద్ధంగా ఉందని హెచ్చరించారు.

# శ్వేత భవనం ముందు హిందూ సంఘాల ఆందోళన

తిరుపతి 2023సంవత్సరంలో ముద్రించిన భగవద్గీతపై విచారణ జరపాలని పలు హిందూ సంఘాలు డిమాండ్ చేసారు. శుక్రవారం నాడు శ్వేత భవనం ముందు అందోళన నిర్వహించాయి. మాజీ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి హయాంలో ముద్రించింది భగవద్గీత కాదు.. జగన్ గీతోపదేశమా..? శ్రీక్రిష్ణుడు అర్జునునికి గీతోపదేశం చేసిన విధంగా కాకుండా జగన్ వైసిపి వారికి గీతోపదేశం చేసిన విధంగా మార్చారు భగవద్గీతను అవమానపరిచిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. భగవద్గీత బుక్కుల అవినీతిపై ఫిర్యాదు చేస్తామని హిందూ సంఘాలు స్పష్టం చేసాయి.

## మెట్ ఆఫీసుకు బాంబు బెదిరింపు మెయిల్

సికింద్రాబాద్: వాతావరణ శాఖ కేంద్రంలో బాంబ్ ఉన్నట్లు కార్యాలయానికి అగంతకులు మెయిల్ చేసారు. దాంతో అధికారులు బేగంపేట పోలీసులకు సమాచారం అందించారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ అధికారులు వాతావరణ శాఖ కార్యాలయాన్ని క్షుణ్ణంగా తనికీలు నిర్వహించారు. ఏమైనా అనుమానాస్పద వస్తువులు ఉన్నాయా అని క్షుణ్ణంగా తనికీలు చేసారు.

# జై ఆంధ్ర అని నినదించిన కవిత

తిరుమల త్వరలో తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ ప్రారంభించినట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం అనంతరం శుక్రవారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తిరుమలలో మీడియాతో మాట్లాడారు. తనపై ఉన్న కేసుల నుంచి కోర్టు క్లీన్ చిట్ ఇచ్చినందుకు కృతజ్ఞతగా, మొక్కు తీర్చుకోవడానికి అలిపిరి నడక మార్గం ద్వారా తిరుమల కు వచ్చినట్లు కవిత తెలిపారు.
త్వరలో తెలంగాణాలో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. "తెలంగాణ జాగృతి" ఆధ్వర్యంలో ఈ పార్టీని స్థాపించనున్నట్లు తెలిపారు. పూర్తిగా తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడేలా తమ కొత్త పార్టీ నినాదం ఉంటుందన్నారు. అది "తెలంగాణ ఫస్ట్" అని వెల్లడించారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా ప్రజలకు సేవ చేయడమే లక్ష్యమని చెప్పారు.
బీఆర్ఎస్, బీజేపీపై విమర్శలు
తెలంగాణలో ప్రజా సమస్యల పరిష్కారంలో, ప్రతిపక్ష పాత్ర పోషించడంలో బీఆర్ఎస్ మరియు బీజేపీలు విఫలమయ్యాయని విమర్శించారు. గత నాలుగేళ్లుగా చేయని తప్పుకు తాను, తన కుటుంబం మానసిక వేదన అనుభవించామని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం చేసిన న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలిపారు.
తిరుపతిలో జై ఆంధ్ర" నినాదం :
తిరుపతి పర్యటనలో ఆమె "జై ఆంధ్ర" అని నినదించడం చర్చనీయాంశమైంది. తమకు ఆంధ్ర ప్రజలపై ద్వేషం లేదని, కేవలం రాజకీయ ఆధిపత్యాన్నే వ్యతిరేకించామని స్పష్టం చేశారు.

# మహిళా డాక్టర్ హిట్ అండ్ రన్



హైదరాబాద్ గాంధీ నగర లో మహిళా కారుతో హిట్ అండ్ రన్ చేసింది. జీరా, భరత్ పెట్రోల్ పంపు వద్ద స్కూటీ నీ ఢీకొట్టి పరారైయింది. వేగంగా డ్రైవ్ చేసి స్కూటీ కి డికొట్టిన దృశ్యాలు సీసీటీవీ లో రికార్డ్ అయ్యాయి. బాధితుడు బీరం కృష్ణ తీవ్ర గాయాలతో అసుపత్రి లో చికిత్సపొందుతున్నాడు. కవాడిగూడ నుండి రాణిగంజి వైపు వెళ్తుండగా గత నెల 2న కారు ఢీకొంది. గాంధీ నగర్ పోలీసులు సీసీ టీవీ ఫూటేజీ ఆధారంగా కారు నెంబర్ ట్రేస్ చేసారు. కారు నెంబర్ టీఎస్ 08 హెచ్ఎల్ 4682 నిలోఫర్ డాక్టర్ బెక్కం విజయ నిర్మల పేరు పై రిజిస్ట్రేషన్ అయినట్లు గుర్తించారు. హిట్ అండ్ రన్ కేసు నమోదు చేయకుండా 125(జీ) నిర్లక్ష డ్రైవింగ్ కింద కేసు నమోదు చేసారు. హిట్ అండ్ రన్ కేసు నమోదు చేసి మహిళా డాక్టర్ ను అరెస్ట్ చేసి కారు సీజ్ చేయాలని కృష్ణ కుటుంబ సభ్యులు కోరుతున్నారు

# ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలి ఎమ్ఎల్యే వేముల

నల్గొండ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక 99 రోజుల సన్నాహక సమవేశం నల్లగొండ జిల్లా నకిరేకల్ లో ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారులతో కలిసి నిర్వహించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటీ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ఏమి అవసరం ఉందో తెలుసుకొని వాటిని త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.గంజాయి నిర్మూలన కోసం పోలీస్ అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు..

# మాదారం లో అంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమం

పరిగి వికారాబాద్ జిల్లా పరిగి మండలం మాదారం గ్రామంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ జనరల్ సందీప్ శ్యాండిల్య ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్కూల్ విద్యార్థులు, యువత మరియు గ్రామస్థులతో ముఖాముఖి మాట్లాడి.. మాదకద్రవ్యాల వాడకం వల్ల జరిగే అనర్థాలను, ప్రాణాలకు కలిగే ముప్పును ఆయన పూసగుచ్చినట్లు వివరించారు.తెలంగాణ భవిష్యత్తు నేటి విద్యార్థులు, యువకుల చేతుల్లోనే ఉందన్న డీజీపీ.. మన చుట్టుపక్కల ఎక్కడైనా డ్రగ్స్ వినియోగం లేదా సరఫరా జరిగితే వెంటనే ఎక్సైజ్ లేదా పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చే వారు టోల్ ఫ్రీ నంబర్ 1908 కు కాల్ చేయవచ్చని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు 'డ్రగ్స్ రహిత తెలంగాణ' ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే 99 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2000 గ్రామాల్లో ఈ తరహా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఇందులో ఉన్నతాధికారులందరూ స్వయంగా పాల్గొంటారని వెల్లడించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఆయన క్రీడా సామాగ్రిని అందజేశారు.

# కారుకు దారి ఇవ్వలేదని వ్యక్తిపై దాడి చేసిన సర్పంచ్ భర్త

జగిత్యాల బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామంలో కారుకు దారి ఇవ్వలేదని తిరుపతి అనే వ్యక్తిపై సర్పంచ్ శారద భర్త గంగారాం, మరో ముగ్గురు వ్యక్తులు దాడి చేసారు. కులం పేరుతో దూషిస్తూ చితకబాదారని బాధితుడి కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. దాడి దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి.

## రఘురామకృష్ణంరాజు కేసు రెండవ రోజు కొనసాగిన విచారణ

గుంటూరు రఘురామ కృష్ణం రాజు కేసులో సునీల్ నాయక్ రెండో రోజు విచారణ కొనసాగింది. సాయంత్రం 5 గంటలకు వరకు విచారణ జరిగింది. కాస్టోడియల్ టార్చర్ వెనుక పాత్ర ఎవరిది అనేదానిపై ప్రశ్నలు వేసినట్లు సమాచారం. ఆ రోజు ఎంత మంది అధికారులు ఉన్నారని ఎస్పీ దామోదర్ అడిగారు. ఎవరి అయినా మీ పై ఒత్తిడి ఏమైనా తెచ్చారా అని పోలీసులు అడిగారు.

# టీటీడీ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన ముద్దాడ రవిచంద్ర

తిరుమల సినీయర్ ఐఏఎస్అధికారి ముద్దాడ రవిచంద్ర శుక్రవారం నాడు టీటీడీ ఈవో గా బాధ్యతలు స్వీకరించారు. ఈవో మాట్లాడుతూ గత నెల ఫిబ్రవరి 6న ఇన్చార్జ్ ఈఓగా బాధ్యతలు స్వీకరించి, ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు పూర్తి స్థాయి ఈఓగా బాధ్యతలు చేపట్టాను . గత నెల రోజులుగా వివిధ శాఖల అధికారులతో చర్చించి ఆలయ వ్యవహారాలపై అవగాహన పెంచుకున్న నని అన్నారు.సామాన్య భక్తుడిగా ఆలోచిస్తూ భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు సూచనలు స్వీకరించా. క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకునేందుకు వివిధ మార్గాల్లో స్వయంగా పరిశీలన చేస్తా . భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతి, సౌకర్యవంతమైన దర్శనం, నాణ్యమైన ప్రసాదాలు అందేలా చర్యలు తీసుకుంటా. భక్తుల విశ్వాసాన్ని మరింత పెంచేలా కృషి చేస్తానని అన్నారు.

# మహిళా సంఘాలతో ముఖాముఖి పాల్గొన్న మంత్రి పొన్నం



హైదరాబాద్ జిల్లా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా మసాబ్ ట్యాంక్ లోని చాచా నెహ్రూ పార్క్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలను హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ - వ్యర్థాల సేకరణ సెంటర్ ను ప్రారంభించారు. హైదరాబాద్ లో మొట్ట మొదటిసారిగా ఏర్పాటు చేసిన అద్దాల లైబ్రరీ, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించారు. మహిళా సంఘాలకు 35 కోట్ల రూపాయలు సున్నా వడ్డీ రుణాలు చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బలమూరి వెంకట్ ,జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన,ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలతో ముఖాముఖి సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం 99 రోజుల పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ గ్రామాలు వార్డుల నుండి రాజధాని వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు.

చాచా నెహ్రూ పార్క్ లో ముఖ్యమంత్రి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ప్రారంభించుకున్నాం. 12 వేల గ్రామాల్లో,వార్డుల్లో ,మున్సిపాలిటీ లలో ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఇక్కడ ఈరోజు ఈ వ్యర్థాల సేకరణ సెంటర్ ప్రారంభించాం. మన ఇళ్లలో ఉండే పాత టీవీ లు ,పాత ఫ్రిడ్జిలు , కంప్యూటర్ ,ల్యాప్ టాప్ లు పాడైపోయిన వాటిని అక్కడే ఉంచడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు.. దానిని ఈ వ్యర్థాల సేకరణ సెంటర్ కి తెచ్చి రీసైక్లింగ్ చేయాలని అన్నారు.

ఇక్కడ 1500 చదరపు గజాల స్థలంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ప్రారంభించుకున్నాం.. ఇది స్థానిక ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది.. పుస్తకాలు డొనేట్ చేయడానికి ప్రత్యేక సెంటర్ ఏర్పాటు చేశాం. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించుకున్నాం. పట్టణంలో మహిళా సంఘాల సభ్యుల సంఖ్య తక్కువ ఉంది.. ప్రతి మహిళా మహిళా సంఘంలో చేరాలి. మహిళలకు ఉచిత బస్సుతో పాటు అనేక కార్యక్రమాలు చేపట్టింది.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం,రేషన్ కార్డులు మహిళల పేరు మీద ఇస్తున్నాం. ఐకేపీ,మహిళా సంఘాల తరుపున బస్సులు ఆర్టీసీ లో నడుస్తున్నాయి.. బస్సులకు మహిళలను యజమానులను చేయడం జరిగింది. మహిళా సంఘాల్లో మహిళలు చేరాలి.. ప్రభుత్వం ఇస్తున్న సున్నా వడ్డీ రుణాలు పొంది ఉపాధి అవకాశాలు పెంచుకోవాలి. సెట్విన్ ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నాం..కుట్టు మిషన్లు అందిస్తున్నాం. మీ కాళ్ళ మీద మీరు నిలబడాలి. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో మహిళలు చురుకుగా ఉండాలి. విద్యా ,వైద్యం ,పర్యావరణం , భద్రత ఇలా అన్ని కార్యక్రమాల్లో పాల్గొనాలి. మహిళలు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు.

# లక్ష్మీ పాలెం లో వైభవంగా శ్రీవారి రథోత్సవ కార్యక్రమం



బద్వేలు గోవింద నామస్మరణతో మారు మ్రోగిన లక్ష్మీపాలెం బద్వేల్ మండలంలోని లక్ష్మీ పాలెం గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవ కార్యక్రమం గ్రామ మాడవీధుల్లో వైభవంగా జరిగింది రాష్ట్ర నలుమూలల నుంచి భక్తుల వేలాదిగా ఉదయం నుంచే తరలివచ్చారు నూతన రథానికి సహకరించిన దాతలకు ముందుగా రథంపై సన్మాన కార్యక్రమం చేశారు అనంతరం భక్తుల గోవింద నామస్మరణ మధ్య గ్రామంలో రథోత్సవ కార్యక్రమం కనుల పండుగ జరిగింది భక్తుల దర్శన అనంతరం స్వామివారిని రథం పైనుంచి దించి గ్రామత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు పెద్ద సంఖ్యలో భక్తులు మేళతాళాలతో భక్తులు రథోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

# ఉచిత బ్యూటిషియాన్ శిక్షణ కేంద్రం ను సద్వినియోగం చేసుకోండి

## విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి మారుతీ మోహన్



కౌతాళం విద్య జ్ఞానాన్ని నేర్పితే కళా నైపుణ్యం కళాపోషణ జీవితాలకు దారి చూపిస్తోంది.ఉచిత బ్యూటిషియాన్ శిక్షణ కేంద్రం ను ప్రతి ఒక్కరూ మండలం లో మహిళలు ముందు కు వచ్చి సద్వినియోగం చేసుకోవాలని విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు మారుతీ మోహన్ పేర్కొన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా ఏకల్ గ్రామోత్తన్ ఫౌండెషన్ ఆధ్వర్యంలో ఉచిత బ్యూటిషియాన్ శిక్షణ కేంద్రం ను ఊరుకుంద డిప్యూటీ కమిషనర్ వాణి ప్రారంభించరు. ఈ ప్రారంభోత్సవం కు ముఖ్య అతిథులు గా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు బసన గౌడ్. బీజేపీ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ.రైతు సంఘము అధ్యక్షులు అడివప్ప గౌడ్,సొసైటీ చైర్మన్ వెంకటపతి, డాక్టర్ రాజానందు మరియు ఏకల్ గ్రామొత్తాన్ ఫండేషన్ ఆర్గనైజేషన్ శరణ బసవ విశ్వ హిందూ పరిషత్ ఉపాధ్యక్షులు బీమా రెడ్డి గురు రాజా రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ మహిళా దినోత్సవ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు వారి కళ్ల మీద వారు నిలబడే విధంగా తీర్చి దిద్దడమే ఏకల్ ఫౌండెషన్ సిద్దతం అని 200 పైగా ఇప్పటి వరకు ఏర్పాటు చేశామని మన కౌతాళం గ్రామం కు బ్యూటిషియాన్ శిక్షణ కేంద్రం రావడం చాలా ఆనందం అని మీరు ముందుకు వచ్చి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇలా శిక్షణ కేంద్రం లొ శిక్షణ పొందిన వారు వారి కుటుంబం లొ ఎంతో కాంతో ఆదాయం సంపాదించుకొని కుటుంబ సభ్యులు సంతోష జీవంచడానికి దోహదపడుతుంది అని కోరారు.మీరూ ముందు కు వచ్చి ప్రోత్సాహం అందిస్తే సహాయ సహకారాలు ఏళ్ల వెళ్లాలా అందిస్తామని బ్యూటిషియాన్ ద్వారా చాలా వరకు లబ్ది పొందవచ్చు అని కోరారు. ఈ కార్యక్రమంలొ కృష్ణ చైతన్య. పరమేష్,బీజేపీ నాయకులు వెంకన్న,విజయ్,సుమలత. మధు తదితరులు పాల్గొన్నారు.

# ఏ.పీ.ఎన్.జి. జి. ఓ ఎస్ మహిళ నూతన కమిటీ ఎన్నిక



బద్వేలు ఏ పీ ఎన్ జి జి ఓస్ అసోసియేషన్ బద్వేల్ తాలూకా యూనిట్ సంబంధించి ఏపీ ఎన్ జి జి ఓస్ మహిళా విభాగాన్ని రాష్ట్ర అధ్యక్షులు జేఏసీ ఛైర్మన్ అలపర్తి విద్యాసాగర్ జేఏసీ కన్వీనర్ ఏ పి ఎన్ జి జి ఓస్ ప్రధాన కార్యదర్శి డి. వెంకటరమణ జిల్లా అధ్యక్షులు జేఏసీ ఛైర్మన్ బలపనూరి శ్రీనివాసులు జిల్లా సెక్రెటరీ పి.నిత్య పూజయ్య ఆదేశాల మేరకు బద్వేల్ తాలూకా అధ్యక్షులు టీ. నరసింహారెడ్డి, కార్యదర్శి వి. శివరామిరెడ్డి, గౌరవ అధ్యక్షులు సాదు వెంకటేశ్వర్లు , వైస్ ప్రెసిడెంట్ బి. వెంగయ్య అధ్యర్యంలో నూతన మహిళా విభాగాన్ని ఏర్పాటు గురువారం ఏర్పాటు చేశారుబద్వేల్ తాలూకా మహిళా విభాగం పదవులు చైర్మన్ గా ఎన్.లక్ష్మీ నరసమ్మ మెడికల్ ఉహెల్త్ , కో ఛైర్మెన్ గా పి. నాగమ్మ గా మెడికల్ ఉహెల్త్,కే. నాగలక్షుమ్మ గా మెడికల్ ఉహెల్త్ టి నిర్మల్ మెడికల్ హెల్త్,జి లక్ష్మి దేవి మెడికల్ హెల్త్ కన్వీనర్ గా టీ.వీ.ఎస్ వైష్ణవి రెవిన్యూ డిపార్ట్మెంట్ కో కన్వీనర్లుగా వి. సుబ్బలక్ష్మి రెవెన్యూ డిపార్ట్మెంట్ యస్.బీబి మెడికల్ అండ్ హెల్ప్డిపార్ట్మెంట్, బి. కమలాక్షి సొసైటీ బిల్డింగ్ విజయ,మహిళా పోలీస్ ఎల్ మీనా మహిళా పోలీస్,ట్రెజరర్ గా ఎం వెంకటలక్ష్మి మెడికల్ అండ్ హెల్త్ ఆర్గనైజ్ సెక్రటరీగా ఎస్. కే అఖిలభాను,మెడికల్ ఉ హెల్త్ ఎన్నిక కావడం జరిగినది. ఈ కార్యక్రమంలో వి జనార్దన్ రావు ఎస్ శ్రీరామయ్య లు పాల్గొనడం అయినది.

# కేజీబీవీ నందు ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోండి...



## ఎస్.ఓ జ్యోతి రెడ్డి

మద్దికేర: మండల కేంద్రమైన మద్దికేరలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు 2026-27 విద్యా సంవత్సరంలో 6వ తరగతి,ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో విద్యాభ్యాసం కొరకు ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థినిలు ఈనెల 12వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని మద్దికేర కేజీబీవీ ఎస్.ఓ జ్యోతి రెడ్డి తెలియజేశారు.శుక్రవారం రోజున ఆమె మాట్లాడుతూ 6వ తరగతికు,ఇంటర్ మొదటి సంవత్సరానికి అర్హులైన విద్యార్థినీలు ప్రవేశం పొందేందుకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన తేదీలలోపు దరఖాస్తు చేసుకోవాలని,ఏప్రిల్ 13న ఎంపిక జాబితా విడుదలవుతుందని ఆమె తెలియజేశారు.బడి బయట ఉన్న పిల్లలు,అనాథలకు మరియు రిజర్వేషన్ వర్గాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తుందని ఆమె తెలియజేశారు.స్థానిక మండల అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని,మిగిలిన సీట్లను పక్క మండలాలకు కేటాయించడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. కావున ఆసక్తి గల విద్యార్థినిలు ప్రభుత్వం ఇచ్చిన గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని మద్దికేర కేజీబీవీ ఎస్.ఓ జ్యోతి రెడ్డి తెలియజేశారు.

# తమ సమస్యలు పరిష్కారం కోరుతూ మున్సిపల్ కార్మికులు రిలే నిరాహార దీక్షలు



పిడుగురాళ్ల, మున్సిపల్ కార్మికుల రాష్ట్ర వ్యాప్తంగా పిలుపులో భాగంగా నిరాహార దీక్షలను పిడుగురాళ్ల పట్టణంలోని ఐలాండ్ సెంటర్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి తెలగపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, పారిశుద్ధ మహిళ్ళా కార్మికులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలని అన్నారు. అంతేకాకుండా పని ప్రదేశాల్లో మంచినీళ్లు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని, లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన కల్పించి, కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. 12వ పిఆర్సి ప్రకారం వేతనాలు అమలు చేయాలని, రిటైరైన మరియు చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ చేయాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, మహిళా కార్మికులకు నెలసరి సెలవులను, క్యాజువల్ లీవులు అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రిలే దీక్షలో మున్సిపల్ కార్మికులు బత్తుల కోటేశ్వరరావు, కంపా వీరమ్మ, దేవరకొండ లక్ష్మి, పరసా పార్వతమ్మ, అంగిడి ఆంజనేయులు, బత్తుల అనిల, గుంటి నాగేశ్వరరావు, ఖమ్మంపాడు సుజాత, కొమెర గురవయ్య, మేరమ్మ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ వేగవంతం ఏసీఐ ఇన్ఫోటెక్ లక్ష్యం

హైదరాబాద్ ఏసీఐ ఇన్ఫోటెక్ ఒక ప్రముఖ గ్లోబల్ ఐటీ కన్సల్టింగ్ టెక్నాలజీ సర్వీసెస్ సంస్థ డిజిటల్ యుగంలో సంస్థలు తమ వ్యాపార కార్యకలాపాలను ఆధునీకరించడానికి, నూతన ఆవిష్కరణలు చేయడానికి మార్పులను స్వీకరించడానికి సహాయపడుతుందని జగన్నాథ్ వర్మ కనుమూరి అధ్యక్షుడు ఉ అఇూ ౦అఎ ఇన్ఫోటెక్ హైదరాబాద్ ఒక్క హోటల్ లో నిర్వహించిన కార్యక్రమంలో తెలిపారు.

ఈ సంస్థ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డేటా ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ ఎంటర్ప్రైజ్ అప్లికేషన్స్ రంగాలలో ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉందని తెలిపారు. వివిధ పరిశ్రమలలోని సంస్థలతో భాగస్వామ్యం చేస్తూ, వారి సామర్థ్యాన్ని పెంచడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ను వేగవంతం చేయడం లక్ష్యంగా పనిచేస్తుందని వెల్లడించారు.

కస్టమర్ సెంట్రిక్ దృక్పథంతో, ఏసీఐ ఇన్ఫోటెక్ సంస్థలు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉండే స్కేలబుల్, సురక్షితమైన ఆధునిక టెక్నాలజీ సేవలను అందిస్తుందని వివరించారు. అధునాతన డిజిటల్ సామర్థ్యాలను వ్యూహాత్మక కన్సల్టింగ్తో కలిపి ఏసీఐ ఇన్ఫోటెక్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంస్థలకు వారి వ్యాపారాలను మెరుగుపరచడం, పనితీరును పెంచడం దీర్ఘకాలిక అభివృద్ధిని సాధించడంలో తోడ్పడును అందిస్తుందని తెలిపారు.

# అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. ఓఒం మేఘారెడ్డి.




వనపర్తి. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశం లో పాల్గొని.పలు అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి .మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశాలలో శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొని పలు అంశాలను ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహం.రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మహబూబ్నగర్ శాసనసభ్యులు ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి .వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి .దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ .మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్ల కోత్వాల్ .రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి.ఐదు జిల్లాల కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.అటవీ శాఖకు సంబంధించిన చిన్న సమస్యల పైన అధికారులు ప్రత్యేక దృష్టి సారించకపోవడంతో అవి ఏళ్ల తరబడిగా అపరిష్కృతంగానే ఉంటున్నాయని ఆయన మంత్రిగారు దృష్టికి తీసుకువచ్చారు.జిల్లా హాస్పిటల్స్ లో అత్యవసర వైద్య సేవల కోసం వచ్చే వారిని హైదరాబాద్ సిఫారసు చేస్తున్నారని ఆస్పత్రులలో కావలసిన అన్ని సదుపాయాల ఏర్పాటు కోసం మంత్రిగారి దృష్టి సారించారని ఆయన కోరారు.సమృద్ధిగా యూరియా ఉన్న చిన్న చిన్న సమస్యలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆన్లైన్ బుకింగ్ లాంటి వాటిపై వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి బేస్మెట్ లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో పూర్తిస్థాయి అవగాహన లేదని లబ్ధిదారులకు అందుకు సంబంధించిన అవగాహన కల్పించేలా చూడాలని ఆయన సూచించారు.వ్యవసాయానికి సంబంధించి విద్యుత్ సరఫరాలో కొన్ని ప్రాంతాల్లో ఒకలాగా మరికొన్ని ప్రాంతాల్లో ఇంకోలా ఉందని అలాంటి సమస్య లేకుండా సంబంధిత అధికారులు పరిష్కరించాలన్నారు.ప్రజా రవాణాలకు సంబంధించి ఆటోలలో ఇతరత్రా రవాణా వాహనాలలో ఎక్కువమందిని కూర్చోబెట్టడం వల్ల ప్రమాదాలు జరిగిన సమయంలో ఎక్కువమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఖీమా అధికారులు దృష్టి సారించి ప్రమాదాల నివారణ పై చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యమంత్రి సొంత జిల్లాలో అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.

## పిడుగురాళ్లలో జనసేన ఉద్యమి సభ్యత్వం ప్రారంభం సభ్యత్వ స్టాల్ ను ప్రారంభించిన కామిశెట్టి రమేష్



పిడుగురాళ్ల పట్టణంలో 16వ వార్డు జనసేన నాయకులు పెడకొలిమి. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉద్యమి సభ్యత్వం 3వ స్టాల్ ను పిడుగురాళ్ల మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్ ప్రారంభించారు. జనసేన 'ఉద్యమి' సభ్యత్వం అనేది పార్టీ సిద్ధాంతాలను నమ్మి, క్షేత్రస్థాయిలో ప్రజల కోసం పనిచేసే క్రియాశీలక కార్యకర్తలను గుర్తించి, వారి కుటుంబాలకు భరోసా కల్పించడానికి ఏపీ డిప్యూటీ సీఎం మరియు జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కల్యాణ్ ప్రవేశపెట్టిన కార్యక్రమంలో భాగం గా గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, నరసరావుపేట పార్లమెంట్ సభ్యత్వ నమోదు ఇంచార్జి, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, నియోజకవర్గ సమన్వయకర్త కటకం అంకారావు, నియోజవర్గ ఐటీ కోఆర్డినేటర్ మునగా వెంకట్, జనసేన పార్టీ పిడుగురాళ్ల మండల అధ్యక్షుడు కామిశెట్టి రమేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి దూదేకుల ఖాసీం, ప్రోత్సాహం తో పిడుగురాళ్ల జనసేన నాయకులు16వ వార్డు ఇంచార్జ్ పెడకొలిమి. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో కిరణ్ ఆటో మొబైల్ ఎదురు గా సభ్యత్వ నమోదు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.

## రేవంత్ కు కులతత్వం ఎక్కువ మంద కృష్ణ మాదిగ



హైదరాబాద్ సీఎం కు కృతజ్ఞత భావం కంటే కులతత్వం ఎక్కువ అని నిరూపించుకుంటున్నారు. మొసలి కన్నీరి ఆపి నిజాయితీగా ఉండక పోతే మాదిగలు రేవంత్ పాలనకు అడ్డుకట్ట వేస్తారని ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం అయన సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడారు.

ఎన్నడులేని విధంగా మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగింది రేవంత్ పాలనలోనే. 11 % రెసర్వేషన్ ఇవ్వాల్సి ఉండగా 9% మాత్రమే ఇచ్చారు. దీంతో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగింది. గత నోటిఫికేషన్ లకు కూడా రెసర్వేషన్ అమలు చేస్తామని చెప్పి మోసం చేసారు. దీంతో వేలాది ఉద్యగాలు నష్టపోయామ్. లోక్సభలో మాదిగలకు ప్రాతినిధ్యం లేకుండా చేసిన ఘనత రేవంత్ రెడ్డి దే. రాజ్యసభలో కూడా అవకాశాలను అడ్డుకున్నది రేవంత్ రెడ్డి నే. ?? మొదటినుంచి రేవంత్ కు సన్నిహితంగా ఉన్న సాంబయ్యను కాదని సకల సౌకర్యాలు అందుకుంటూ సీఎంతో సమానంగా అధికారాన్ని చలాయిస్తున్న వేము నరేందర్ రెడ్డి కి అవకాశం ఇచ్చారు. గతంలోనూ సాంబయ్యకు అన్యాయం చేసింది రేవంత్ రెడ్డినే. బి ఆర్ ఎస్ బీఫామ్ తీసుకున్న కడియం శ్రీహరి కుమార్తెకు కాంగ్రెస్ నుంచి బీఫామ్ ఇప్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది. ఇప్పటికేనా మారి భవిష్యత్ లో మాదిగలకు అవకాశం ఇవ్వండి లేక పోతే మీకు అధికారాన్ని ఇచ్చినా వారే మీకు దాన్ని దూరం చేస్తారు అని హెచ్చరించారు.

ముఖ్యమంత్రికి సన్మాన సభ చేసేవారు మాదిగ సామాజిక వర్గానికి రెండేళ్లుగా చేస్తున్న అన్యాయాలను సమర్థిస్తూ చేస్తున్నారా అనే అనుమానం కలుగుతుందని అన్నారు. మాదిగల వల్లే అధికారాన్ని పొందగలిగామని చెబుతున్న రేవంత్ మాదిగలను అనగా తొక్కుతున్నారా అంటూ ప్రశ్నించారు. తీరు మార్చుకోకపోతే అధికారాన్ని ఇచ్చిన వారే దాన్ని దూరం చేసి చూపిస్తారన్న విషయాన్ని మరవద్దని అన్నారు.

## మార్చి 06.మార్చి 26 నుండి ఏప్రిల్ 05 వరకు ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు

తిరుపతి/ఒంటిమిట్ట, 2026, ? ఏప్రిల్ 1న సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణం? మార్చి 24న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంకడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 26 నుండి ఏప్రిల్ 05వ తేదీ వరకు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి.ఇందులో భాగంగా ఆలయంలో మార్చి 24న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, మార్చి 26న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారు.బ్రహ్మోత్సవాలలో ప్రతి రోజు ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహన సేవలు జరుగుతాయి.

## ఏపీలో కొత్త 'పాపులేషన్ మేనేజ్‌మెంట్' పాలసీ: ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలను కనే తల్లులకు రూ. 25 వేల ప్రోత్సాహకం! ?

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మారుతున్న జనాభా గమనగతులు, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక సంచలన నిర్ణయాన్ని ప్రకటించారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు తగ్గుతున్న నేపథ్యంలో, జనాభా సమతుల్యతను కాపాడేందుకు 'పాపులేషన్ మేనేజ్‌మెంట్' పేరుతో కొత్త విధానాన్ని అసెంబ్లీ వేదికగా ప్రవేశపెట్టారు.?పాలసీలోని ముఖ్యాంశాలు:?రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఈ నూతన విధానం ప్రకారం, జనాభా పెరుగుదలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం భారీ ఆర్థిక ఊతాన్ని అందించనుంది:?ఆర్థిక ప్రోత్సాహకం: ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలను కనే తల్లులకు ప్రసవ సమయంలో ప్రభుత్వం రూ. 25,000 నగదు ప్రోత్సాహకాన్ని అందజేయనుంది.?అమలు తేదీ: ఈ సరికొత్త జనాభా నిర్వహణ పాలసీ ఏప్రిల్ 1 నుండి రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి రానుంది.?దార్శనికత: రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయం ఆయన దూరదృష్టికి (ఎతిబతినీని) నిదర్శనమని ప్రభుత్వం పేర్కొంది.?నేపథ్యం:?సాధారణంగా ప్రభుత్వాలు జనాభా నియంత్రణకు ప్రాధాన్యత ఇస్తుంటాయి. అయితే, ఆంధ్రప్రదేశ్‌లో యువత సంఖ్య తగ్గడం, వృద్ధుల సంఖ్య పెరుగుతుండటం వల్ల భవిష్యత్తులో మానవ వనరుల కొరత ఏర్పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ తరుణంలో ముఖ్యమంత్రి ప్రకటించిన ఈ 'ప్రో-నేటల్' (ఖతీనీ-నిజీబిజీశ్రీ) పాలసీ ప్రాధాన్యత సంతరించుకుంది.?ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉన్న 'ఇద్దరు పిల్లల పరిమితి' నిబంధనను తొలగించిన ఏపీ ప్రభుత్వం, ఇప్పుడు నేరుగా ఆర్థిక ప్రోత్సాహకాలను ప్రకటించడం ద్వారా తన విధానపరమైన మార్పును స్పష్టం చేసింది.

## ముగ్గురు బిడ్డలను పుట్టించాలని చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలపై చింతామోహన్

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పేదొకటి, చేసేదొకటి. ఆయన మాటలకు చేతలకు పొంతన ఉండదని, కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ పేర్కొన్నారు. జనాభా పెంచేందుకు అసెంబ్లీలో ప్రతి ఒక్కరూ ముగ్గురు బిడ్డల్ని పుట్టించాలని చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలపై చింతామోహన్ స్పందించారు. తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. చంద్రబాబు నాయుడు తెలివిగా ఒకే బిడ్డను కన్నాడు. (లోకేష్) పోనీ ఆయన కొడుకు లోకేష్ ఏమైనా ముగ్గురు బిడ్డలను పుట్టించారా అంటే లేదు. అతను కూడా ఒక కొడుకునే కన్నాడు.

మీ ఇంట్లో ముగ్గురు బిడ్డల్ని పుట్టించి, ప్రజలకు చెప్తే ఆమోదయోగ్యంగా ఉంటుందని, ప్రజలందరూ ఆచరిస్తారని తెలిపారు. జనాభా పెరుగుదల గురించి అసెంబ్లీ వేదికగా చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు విడ్డూరంగానూ, హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.దుగరాజ పట్టణ ఓడరేవుకు ఎనిమిది వేల కోట్ల రూపాయలు రావాలి. మేజర్ పోర్టు, ప్రభుత్వ పోర్టు వస్తే, లక్ష రూపాయలు జీతాలు ఇచ్చే ఉద్యోగాలు వస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం నౌకాశ్రయం నిర్మాణం పేరుతో, రెండు వేల ఎకరాలు పేదల భూములు లాక్కుందన్నారు. 100 ఎకరాలు నౌకాశ్రయం నిర్మాణానికి సరిపోతుందన్నారు. ఎవరి ప్రయోజనాలను కాపాడడం కోసం రెండు వేల ఎకరాలు పేదల భూములు గుంజుకున్నారని నిలదీశారు. చంద్రబాబు నాయుడు నేను నిజాయితీపరుడు, నాకు బంధుప్రీతి లేదు అంటాడు. ఎన్టీఆర్ మనవడికి సిలికాన్ ఇచ్చారు. నీ బంధుప్రీతి కాదా? ఎన్టీఆర్ మనవడు నిరుపేదనా? నిరుద్యోగా? అని ప్రశ్నించారు. సిలికాన్ లో సిండికేట్ పేర్లు చెప్పే దమ్ము చంద్రబాబు నాయుడుకు ఉందా? అని సూటిగా ప్రశ్నించారు. సిలికాన్ లో ప్రతినెలా 14 కోట్ల రూపాయలు ముడుపులు తీసుకుంటున్నారని చింతామోహన్ ఆరోపించారు.

ఎస్సీలు, ఓబీసీలు, ఎస్టీలకు సిలికాన్, మరియు ఇసుకలో కోట ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయుడుపేటలో అధికార పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు ఇసుకను తోలుకుంటున్నారని, డబ్బు సంపాదిస్తున్నారని, నిరుద్యోగులైన, ఓబీసీలు, ఎస్సీలు, ఎస్టీలకు ఇసుక, సిలికాన్ లో వాటా ఇవ్వాలని స్పష్టం చేశారు. 15 రోజుల్లో దీనిపై స్పష్టత రాకుంటే, మా వాళ్లే వచ్చి ఇసుక, సిలికాన్ తోలుకుంటారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేసులకు భయపడబోమని స్పష్టం చేశారు.

ఈ ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాడి వెంకటయ్య, చందనమూడి శివ, సుధాకర్, చిన్నం క్రిష్ణయ్య, శంకర రాజు, బాబా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై చేతుల మీదుగా పరీక్షా ప్యాడ్లు పంపిణీ. దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థులకు ప్యాడ్ల పంపిణీ.



శిరివెళ్ల మండల కేంద్రంలోని కస్తూరి భా బాలికల విద్యా వసతి గృహంలో ఎస్సై మధుసూదన చేతుల మీదుగా 10వ తరగతి విద్యార్థినిలకు పరీక్ష ప్యాడులను లను పంపిణీ చేశారు.దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వర్ రెడ్డి తరఫున కస్తూరిబా గాంధీ పాఠశాలలోని 50మంది విద్యార్థులతోపాటు ఆయా జిల్లా పరిషత్ హై స్కూల్లో చదువుతున్నటువంటి వందలాదిమంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందజేయడం జరిగిందని అన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ప్రశాంతమైన వాతావరణంలో కృషి పట్టుదలతో ఇష్టపడి చదువుతూ ఉత్తమ మార్కులు సాధించాలని ఎస్సై మధుసూదన పిలుపునిచ్చారు. పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఇది ఒక ప్రోత్సాహకర బహుమతిగా భావించి పోటీపడి చదివి అధిక మార్కులు సాధించి తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఎస్సై మధుసూదన సూచించారు. ఈ సందర్భంగా నాగమల్లేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలందరూ మంచిగా చదివి పరీక్ష కార్డుల కొరకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలి అనే ఉద్దేశంతో ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు ఈటుకూరు వెంకట్ ఈ ప్యాడ్లు దాతల సహాయ సహకారాలతో అందజేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగమల్లే శ్వర రెడ్డి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి.



వనపర్తి .ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వనపర్తి జిల్లా మహిళా డిగ్రీ కళాశాలలో చేపట్టిన సమాధానం కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి కళాశాల ఆవరణము చీపురుతో చీపురులతో శుభ్రం చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు.విద్యార్థులు వారు విద్యను అభ్యసించే విద్యాలయాన్ని పరిశుభ్రతగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో అక్రమ నిర్మాణాల తొలగింపు

సికింద్రాబాద్ బోయిన్ పల్లిలో హిందూ స్మశాన వాటికకు కేటాయించిన స్థలంలో వెలిసిన అక్రమ నిర్మాణాలను కంటోన్మెంట్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా తొలగించారు. స్మశాన వాటిక కమిటీ సభ్యుల ఫిర్యాదు మేరకు ఇటీవల రెవెన్యూ కంటోన్మెంట్ అధికారులు సర్వే నిర్వహించి అన్యాక్రాంతమైన మూడెకరాల 20 గుంటల స్థలంలో ఉన్న అక్రమ నిర్మాణాలు, పశువుల పాక నిర్మాణాన్ని తొలగించారు. కంటోన్మెంటుకు చెందిన రక్షణ శాఖ స్థలాన్ని 4 ఎకరాల స్థలాన్ని హిందూ స్మశాన వాటిక కోసం కేటాయించామని, కంటోన్మెంట్ బోర్డు అధికారులు తెలిపారు. హిందూ స్మశాన వాటిక స్థలంలో పశువుల పాకను అక్రమంగా నిర్మించారని, వాటిని పూర్తిగా తొలగించడం జరిగిందని, ఈ స్థలంలో మరోసారి జోక్యం చేసుకుంటే బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రక్షణ శాఖ భూములను అన్యాక్రాంతం చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. స్మశాన వాటిక కోసం కేటాయించిన స్థలంలో ఇతర నిర్మాణాలు చేపట్టి ఇబ్బందులకు గురి చేస్తే సరికాదని హెచ్చరించారు.

## కళ్యాణం కమనీయం

## రాజన్న సన్నిధిలో ఘనంగా శివ పార్వతుల కళ్యాణం





**ప్రజాబలం దినపత్రిక మార్చి -06** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ పార్కింగ్ స్థలం వద్ద ఏర్పాటు చేసిన శివార్చన వేదికను రంగురంగుల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం రాజన్న ఆలయంలో స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు, ధ్వజారోహణం, బలిహరణ వంటి కార్యక్రమాలను వేద మంత్రాల నడుమ అర్చకులు నిర్వహించారు. అనంతరం శివార్చన వేదిక వద్ద ఎదుర్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వరుడి తరపున రామకృష్ణ వరకట్నంగా వెయ్యి కోట్లు కావాలని కోరగా, అమ్మవారి తరపున ఆలయ ఈఓ ఎల్. రమాదేవి అంగీకరించారు.అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై మంగళవాయిద్యాల నడుమ శ్రీ పార్వతి సమేత రాజరాజేశ్వర స్వామివారి ఉత్సవమూర్తులను తీసుకొచ్చి కళ్యాణ తంతును వైభవంగా నిర్వహించారు. ఈ శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించేందుకు సుమారు 50 వేల మందికి పైగా భక్తులు హాజరయ్యారు.

కన్యాదాత దంపతులుగా శ్రీ ఈశ్వరగారి సురేష్, శ్రీమతి నాగలక్ష్మి పాల్గొన్నారు. ఆలయం తరపున ఈఓ ఎల్. రమాదేవి వారికి పట్టు వస్త్రాలను అందజేశారు.

మున్సిపల్ ద్వారా పట్టు వస్త్రాల సమర్పణ

వేములవాడ మున్సిపాలిటీ తరపున ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు.

పోలీసుల పటిష్ట బందోబస్తు

భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే బందోబస్తు ఏర్పాట్లలో భాగంగా వచ్చిన భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, వేడుకల్లో ఎలాంటి పవాంఛనీయ సంఘటనలు దొరకకుండా ఎప్పటికప్పుడు పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు త్రాగునీరు, అన్నప్రసాదం వంటి ఏర్పాట్లు చేసి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

## రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి,జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 06 :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గొడం నగేష్, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్.పి. అఖిల్ మహాజన్, శాసనసభ్యులు పాయల శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు ఇతర అధికారులతో కలిసి ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అటవీ శాఖ అధికారులు, అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు వరకు 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు.గ్రామస్థాయి, మండల స్థాయి,నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి,రాష్ట్రస్థాయి లలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం,అరైవ్ అలైవ్,సంక్షేమం,పిల్లలు భద్రత, వ్యవసాయం,విద్య,యువత, మహిళలు,పర్యావరణం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్, రెవెన్యూ మినహా 15 రోజుల కంటే ఎక్కువగా ఎటువంటి ఫైల్ పెండింగ్ ఉండకూడదని,ప్రతి కలెక్టరేట్,రెవెన్యూ,తహసిల్దార్ కార్యాలయాలలో ఫైళ్ళ క్లియరెన్స్ సంబంధిత రిజిస్టర్ నిర్వహించాలని,ప్రభుత్వ పాఠశాలలలో,కళాశాలలో విద్యార్థులసంఖ్యను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూభారతి పెండింగ్ దరఖాస్తుల వివరాలతో నివేదిక రూపొందించాలని,జిల్లాలో అసంపూర్తిగా ఉన్న భవనాల నిర్మాణల పురోగతిపై పూర్తి వివరాలతో నివేదిక తయారు చేయాలని,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి నివేదిక సమర్పించాలని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ల ఆధ్వర్యంలో మున్సిపాలిటీలు,గ్రామ పంచాయతీల అసెస్మెంట్ పూర్తి చేయాలని తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, త్రాగునీటి పంపిణీ పై ప్రత్యేక దృష్టి సాధించాలని తెలిపారు.కలెక్టర్లు విద్య, ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని,సంక్షేమ పథకాలు అందరికీ అందేలా సక్రమంగా చర్యలు తీసుకోవాలని, పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలోని సిఎంఆర్ డెలివరీ బకాయిలు ఏప్రిల్ 30 నాటికి పూర్తి చేయాలని,గ్రామపంచాయతీ కార్యదర్శులు,గ్రామ పాలన అధికారులకు జిల్లా స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి సరైన మార్గదర్శకాలు అందించాలని తెలిపారు. జిల్లా వారిగా,శాఖల వారీగా పైన పేర్కొన్న అంశాలకు సంబంధించిన నివేదిక సిద్ధం చేసి ఉంచాలని,జిల్లా స్థాయిలో త్వరలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని సిద్ధంగా ఉండాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ...99 రోజులకు గాను ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శాఖల వారీగా ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని,ఈరోజు నుంచి పారిశుధ్య ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, ఈ-ఆఫీస్ ద్వారా పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్ చేయడం జరుగుతుందని,భూభారతిలో దరఖాస్తులు ఎక్కువగా వస్తున్నాయని, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వివిధ స్థాయిలలో ఉన్న భవనాలు నిర్మాణ ప్రక్రియ పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు.త్రాగునీటికి సంబంధించి నెలకొన్న చిన్న సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని, అమృత్ కి సంబంధించి పనులు త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇల్లు దశల వారీగా త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని ప్రభుత్వ శాఖల అధికారులకు సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేయడం జరిగిందని, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిపి భాస్కర్,జిల్లా అటవీశాఖ అధికారి శివ్ ఆశీష్ సింగ్,జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)శ్రీనివాసరావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్లా రమ్య,అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న అన్నదాన ట్రస్ట్‌కు రూ.2 లక్షల విరాళం



**ప్రజాబలం దినపత్రిక వేములవాడ మార్చి-06** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అన్నదాన ట్రస్ట్‌కు హైదరాబాద్ కోకాపేట్‌కు చెందిన బొమ్మ వేణి రాజేశ్వరరెడ్డి--సౌజన్య దంపతులు రూ.2 లక్షల విరాళాన్ని అందజేశారు. అన్నప్రసాదానికి రూ.1,82,000/- శాశ్వత అభిషేకానికి రూ.18,000/- రూపాయలను సమర్పించారు. ఈ మొత్తాన్ని ఆలయ ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ అందజేశారు.అనంతరం ఆలయ అధికారులు వారి సభ్యులకు స్వామివారి దర్శనం చేయించి, అర్చకుల చేత ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలను అందజేశారు.

## వైద్య విద్య అభివృద్ధి కొరకు సకల సదుపాయాలు కల్పిస్తాం

## పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 06 :** ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వ వైద్య కళాశాలలలో వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల కొరకు సకల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట ప్రాంతంలో గల ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థుల కొరకు ఏర్పాటుచేసిన బస్సులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లు రేఖ, జగతీ దేవి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎం.పి. నిధుల నుండి 2 బస్సులు, డి. ఎం. ఎఫ్. టి. నిధుల నుండి 1 బస్సు మొత్తం 80 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దేశంలోని ఇతర ప్రాంతాల నుండి వచ్చి వైద్య విద్య అభ్యసిస్తున్నారని, వైద్య విద్య అనేది ప్రత్యేకమైనదని తెలిపారు. చదువుకోవడం అనేది ప్రతి ఒక్కరి హక్కు అని, ఉన్నత చదువులు అభ్యసించి ఆదర్శంగా నిలవాలని, ఉన్నత స్థాయిలో ప్రజలకు సేవ అందించడం బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి కొరకు వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవడం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. గడిచిన 2 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని రామగుండం, బెల్లంపల్లి, రేచిని ఇతర ప్రాంతాలలో ఓవర్ బ్రిడ్జిలు, ఇతర అభివృద్ధి కొరకు అనుమతులు పొంది పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తూ అనేక చర్యలు చేపట్టడం జరుగుతుందని, మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భారత్ రైలు నిలుపడం ద్వారా రైల్వే శాఖకు ఈ ప్రాంతం నుండి అధిక ఆదాయాన్ని సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగాన్ని పటిష్టపరిచి అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, విద్యార్థులు ఏకాగ్రతతో, చిత్తశుద్ధితో చదివి దేశంలో మంచిర్యాల ప్రాంతానికి గుర్తింపు తీసుకురావాలని, ఇందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించి ప్రోత్సహిస్తామని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతాయని, తద్వారా చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని, విద్యార్థుల కొరకు త్వరలోనే స్పోర్ట్స్ కిట్లను అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వ వైద్య కళాశాల కొరకు నూతన శాశ్వత భవనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దాదాపు 1 వేయి మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని తెలిపారు. వైద్య విద్య కొరకు అవసరమైన తరగతి గదులు, ల్యాబ్, మెటీరియల్, ఫ్యాకల్టీ ఇతర అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని, విద్యార్థులకు అవసరమైన బస్సులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇటీవల వరుసగా జరిగిన పంచాయితీ, మున్సిపల్ ఎన్నికల కారణంగా ఆలస్యం జరిగిందని అన్నారు. ప్రభుత్వం నుండి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, మంచిర్యాల జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రిని త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వైద్య విద్య ఎంతో ఖర్చుతో కూడుకుందని, అర్హత గల విద్యార్థులకు ప్రభుత్వం విద్య అందిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య విద్యను పూర్తి చేసి సమాజానికి సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల హెచ్ ఓ డి శ్రీకాంత్, ఎ. డి.తులసీదేవి, డి సి సి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఖ





# మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లిలో 3 వారాల్లోగా ఛైర్మన్ ఎన్నిక



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 06 :** మంచిర్యాల లోని క్యాతనపల్లి మున్సిపాలిటీ ఛైర్ పర్సన్,వైస్ ఛైర్ పర్సన్ ఎన్నికలను 3 వారాల్లోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఛైర్మన్,వైస్ ఛైర్మన్ ఎన్నికలపై బీఆర్ఎస్,సీపీఐకి చెందిన 14 మంది కౌన్సిలర్లు దాఖలు చేసిన పిటీషన్పై హైకోర్టు శుక్రవారం విచారించింది. ఈ నెల 17న కౌన్సిల్ హాలులో చోటు చేసుకున్న ఘటనల నేపథ్యంలో ఎన్నిక వాయిదా పడింది. ఎన్నిక ప్రశాంతంగా జరగాలని పట్టణవాసులు ఆకాంక్షిస్తున్నారు.

## బీసీల నిరసన దీక్షను విజయవంతం చేయండి

### రాష్ట్ర ప్రభుత్వం బీసీ ఆక్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్ష



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 06 :** మంచిర్యాల జిల్లాలోని రేపు తేదీ 07-03-2026 శనివారం ఉదయం 11 గంటలకు మంచిర్యాల పట్టణంలోని గాంధీ పార్కులో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీల సామాజిక రక్షణ భద్రతకై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ కులాల అందరికీ విజ్ఞప్తి చేస్తూ బీసీలలో అనేక కులాలు కుల వివక్షకు గురైనటువంటి కులాలు అనేకమైనవి ఉన్నవి సామాజిక భద్రత రక్షణ భద్రత లేకపోవడం చేత అనేక సంవత్సరాలుగా బీసీలపై దాడులు హత్యలు అత్యాచారాలు జరిగిన సంఘటనలు అనేకం ఉన్నాయి సగభాగానికి పైగా ఉన్నప్పటికీ రక్షణ చట్టం లేకపోవడం చేత దాడులు జరుగుతున్నాయని భావిస్తున్నాం ఇప్పటికైనా మొన్న జరిగినటువంటి నాగర్ కర్నూల్ జిల్లా తుమ్మెద జాతరలో జరిగిన సంఘటనను రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని బీసీల న్యాయమైన డిమాండ్ ను బీసీల ఉద్యమ ఆకాంక్షను గుర్తించి వెంటనే తీసి ఆక్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య,వేముల అశోక్,రామగిరి రాజన్న చారి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ గడ్డం వంశీ కృష్ణ



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 06 :** మంచిర్యాల క్వారీ రోడ్‌లోని పద్మశాలి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన సాయి చరణ్ -మమతల వివాహ కార్యక్రమానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ,వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో,ఆనందంతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,పార్టీ కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నివాసంలో మంచిర్యాల ఎమ్మెల్యే



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 06 :** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నివాసంలో జరిగిన సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో పాల్గొన్న మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ తనయుడు కొక్కిరాల చరణ్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు జగన్ మోహన్ రావు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభించారు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మార్చి 6** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జమ్మికుంట పట్టణ ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల లో ప్రిన్సిపాల్ డాక్టర్ బీ. రమేష్ శుక్రవారం ప్రారంభించారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కళాశాల అవరణ లో ప్రత్యేక శ్రమదాన కార్యక్రమం చేపట్టారు. చెత్త, చెదారం, పిచ్చిమొక్క లను తొలగించారు. అంతకు ముందు ప్రిన్సిపాల్ అధ్యాపకులతో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికపై కళాశాలలో చేపట్టాల్సిన పనుల గురించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కళాశాలలో చేయాల్సిన పలు పనుల కార్యచరణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్




మాట్లాడుతూ కళాశాల ఆవరణలో పారిశుధ్యం, పెండింగ్ ఫైల్లు, మరమ్మతు పనులు పూర్తి చేయడానికి ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక మంచి కార్యక్రమం అని అన్నారు, శ్రమదానం చేయడంలో విద్యార్థులు ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ - ప్రిన్సిపాల్ డాక్టర్ ఓదెలు కుమార్, డాక్టర్ గణేష్, డాక్టర్ రాజేంద్రం, రాజకుమార్ , కిరణ్ కుమార్, డాక్టర్ మాధవి, ఉమాకిరణ్ , డాక్టర్ రవి, రవిందర్, పి. శ్రీనివాస్ రెడ్డి, మమత, డాక్టర్ రవి ప్రకాష్,డాక్టర్ సుష్మ, డాక్టర్ శ్రీనివాస్, స్వప్న, ప్రశాంత్, సాయి, అరుణ్ రాజ్, రమేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్ పి వి)వ్యాక్సినేషన్ మీద కోఆర్డినేషన్ మీటింగ్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి మార్చి 6** జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రంలో డిస్ట్రిక్ట్ ఇమ్మునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ సాజిదా అతారి హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు వైద్యాధికారులకు సిబ్బందికి హెచ్ పి వి వాక్సినేషన్ మీద ఓరియంటేషన్ కం కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. హెచ్ పి వి వైరస్ ఇన్ఫెక్షన్ దీర్ఘకాలం కొనసాగడం వల్ల వచ్చే గర్భాశయ క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) నుంచి రక్షణ కల్పించే ప్రాథమిక నివారణ మందే హెచ్‌పీవీ వ్యాక్సిన్

ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ నాలుగో అత్యంత సాధారణ క్యాన్సర్. భారత్‌లో ఇది మహిళల్లో వచ్చే రెండో అత్యంత సాధారణ క్యాన్సర్‌గా ఉందని అన్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ప్రకారం, ఈ వ్యాక్సిన్లు అవి లక్ష్యంగా చేసుకున్న హై-రిస్క్ హెచ్‌పీవీ రకాలను నివారించడంలో దాదాపు 100% సమర్థవంతంగా పనిచేస్తాయి. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తో పాటు యోని, వల్వర్, కొన్ని రకాల గొంతు క్యాన్సర్లు, జననేంద్రియ మొటిమలను నివారించడంలో కూడా ఈ వ్యాక్సిన్ తోడ్పడుతుంది.

ఈనెల 8వ తేదీ ఆదివారం నుండి జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు హెచ్ పి వి వ్యాక్సిన్ మూడు నెలల పాటు ప్రతిరోజు వేయడం జరుగుతుందని,14వ సంవత్సరం జన్మదినం జరుపుకున్న బాలికలు 15వ జన్మదినం చేసుకొనని బాలికలు ఈ వ్యాక్సిన్ వేసుకోవడానికి అర్హులైన బాలికలు తమ వెంట ఆధార్ కార్డు తీసుకొని వ్యాక్సిన్ వేసుకోగలరని ఈ వ్యాక్సిన్ 100% సురక్షితమైనదని అర్హులైన బాలికలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని అన్నారు.

ఈ కార్యక్రమంలో జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ డాక్టర్ బి రమేష్, వైద్యాధికారులు డాక్టర్ వరుణ, డాక్టర్ తులసీదాస్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం,డిస్ట్రిక్ట్ హెల్త్ ఎద్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్లూర్ మాజీ సర్పంచ్ బర్త్డే కార్యక్రమంలో మైనార్టీ సెల్ మండలఅధ్యక్షులు షఫీయో దిన్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి మార్చి 6 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూర్ గ్రామ మాజీ సర్పంచ్ దేవరదశి ఇందిరా అశోక్ 55వ పుట్టినరోజు సంబరాలు ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు పుట్టినరోజు కార్యక్రమంలో పెద్దలుస్నేహితులు ఆత్మీయులు యువకులు కుటుంబ సభ్యులు పాల్గొని అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నట్టు తెలిపారు అందరు మంచి కోరే వ్యక్తి మనసున్న మంచి వ్యక్తి ప్రజల మనిషి ప్రజల క్షేమం కోరే వ్యక్తి మాజీ సర్పంచ్ దేవర దేశి ఇందిరా అశోక్ అని మర్పల్లి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ యో ద్దీన్ తెలిపారు మిత్రులు శ్రేయోభిలాషులు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అందరి ఆత్మీయ బంధువుగా నిండు నూరేళ్లు దేవుడు ఆశీర్వదించాలని పెద్దలు ఆశీర్వదించి సంతోషం వ్యక్తపరిచారు

## ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వార్డుల సమగ్ర అభివృద్ధి..



**హుజరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి మార్చి 6**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వార్డులలో ఉన్న శానిటేషన్, ఎలెక్ట్రిషన్ వంటి సమస్యలను పరిష్కరించి పట్టణ అభివృద్ధి చేస్తామని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ లు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్, కమిషనర్ మహమ్మద్ అయాజ్, వైస్ ఛైర్మన్ ముంతాజ్ అలీ, మున్సిపల్ పాలకవర్గం, అధికారులు, సిబ్బందితో పట్టణ ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొంటామని ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం చైర్మెన్ మొలుగు ప్రశాంత్, కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు మాట్లాడుతూ ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వార్డులు రోజుకు మూడు వార్డుల చొప్పున 10రోజుల వ్యవధిలో 30 వార్డులలో ఉన్న శానిటేషన్, ఎలెక్ట్రిషన్ వంటి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మార్చి 6 నుండి మార్చి 15వ తేదీ వరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. వార్డుల్లో ఉన్న సమస్యలను ఒక ప్రణాళిక ప్రకారంగా చేసి పరిష్కరిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టిపిఓ శ్రీధర్, ఏఈ వికాస్, టిపిఎస్ రాజ్ కుమార్, టిపిబిఓ దీపిక ,సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, శ్రీనివాస్ లతో పాటు అధికారులు, సిబ్బంది, మెప్మా అర్పిలు పలువురు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ దంపతులు



**ప్రజాబలం దినపత్రిక వేములవాడ మార్చి -06**వేములవాడ పట్టణంలోని మహా లింగేశ్వర ఫంక్షన్ హాల్లో రుద్ర లావణ్య - ప్రసాద్ కుమార్తె వివాహ వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి- రాజు మధుపరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com